ఈనాడు
విజయనగరం

గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు



అయితే కొండెక్కాలి.. లేదంటే మేడెక్కాలి

అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పారదర్శకతకు పెద్దపీట వేయడానికి ప్రభుత్వం నిత్యావసర సరకుల పంపిణీకి ఈ-పాస్ విధానం అమల్లోకి తెచ్చింది. ఉద్దేశం మంచిదే అయినా అమల్లోకి వచ్చేసరికి ఏజెన్సీ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సంకేతాలు అందక ఒకవైపు.. సాంకేతిక సమస్యలు మరోవైపు వారి సహనానికి పరీక్ష పెడుతున్నాయి. ఐటీడీఏ పరిధిలోని మండలాల్లో సరకుల పంపిణీలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై

పరిశీలన కథనం 7వ పేజీలో

ఏడీగా చేసింది 17 రోజులే!

- ఆ సమయంలోనే అన్నీ సర్దేసిన గణేశ్వరరావు
- ఆయన సన్నిహితులపైనా సిట్ ఆరా

న్యూస్‌టుడే – విశాఖపట్నం: భూ దస్త్రాల తారుమారు వ్యవహారంలో పోలీసులకు పట్టుబడ్డ సర్వే శాఖ ఇన్‌స్పెక్టర్ జి.ఎల్.గణేశ్వరరావు విశాఖ జిల్లాలో సహాయ సంచాలకునిగా కేవలం 17 రోజులే.. అదీ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. ఆ సమయంలోనే చేయాల్సిందంతా చేసేసినట్టు స్పష్టమవుతోంది. విజయనగరం జిల్లా నుంచి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్‌గా 2005లో జిల్లా సర్వేశాఖకు గణేశ్వరరావు బదిలీపై వచ్చారు. తొలుత పాడేరు, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ల వ్యవహారాలను పర్యవేక్షించారు. కానీ.. కీలక (మిగతా 6వ పేజీలో)


ఎస్.కోట పంచాయతీలో మరమ్మతులతో మూలకు చేరిన వీధిదీపాలు



దీపాలు వెనుక పాపాలు

- 30 శాతం వరకు మామూళ్లు
- జిల్లాలో ఏటా రూ.2 కోట్ల వరకు దోపిడీ
- వీధిదీపాల కొనుగోలులో గోల్‌మాల్

న్యూస్‌టుడే పరిశీలన



400 వాట్స్ ఎం.హెచ్. దీపంపై గ.చి.ధర

ఊర్లో ఎక్కడా వీధి దీపాలు లేవనే పరిస్థితి లేదు.. గతంలో ఎప్పుడూ గ్రామాల్లో చీకట్లే ఉండేవి.. నేను వచ్చాక ప్రతి మారుమూలా వీధిదీపాలు వేశాను.. బల్బు పోయిన రోజునే వేయిస్తున్నాను.. నాలా ఎవరూ చేయలేరు.. ఇదీ కొందరు సర్పంచులు గొప్పలకు పోతున్న తీరు. ఇదంతా నాణేనికి ఒకవైపు మాత్రమే. మరోవైపు విద్యుత్తు దీపాలు, సామగ్రి కొనుగోలు కాసులు తెచ్చిపెడుతుంది. ఎంత ఎక్కువ మొత్తంలో కొంటే అంత ఎక్కువ పర్సంటేజీలు కళ్లచూడొచ్చు. ఈ విషయం తెలిసింది చాలా తక్కువ మందికే. కొనుగోలు చేసిన మొత్తంలో 25 నుంచి 30 శాతం వరకు పర్సంటేజీలు అందుతున్నాయి.

శృంగవరపుకోట, బృందం, న్యూస్‌టుడే

జిల్లాలో 15 మేజరు పంచాయతీలతో సహా 926 వరకు పంచాయతీలున్నాయి. ఏటా మేజరు పంచాయతీల్లో రూ.7 నుంచి 8 లక్షల వరకు అత్యధికంగా, రూ.2 నుంచి 3 లక్షల వరకు అత్యల్పంగా, మైనర్ పంచాయతీల్లో అత్యధికంగా రూ.2 లక్షలు, అత్యల్పంగా రూ.50 వేల వరకు వీధి దీపాలు, విద్యుత్తు సామగ్రిపై ఖర్చు చేస్తున్నారు. సాలీనా అన్ని పంచాయతీల్లో సుమారుగా రూ.7 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ మొత్తంలో 30 శాతం అంటే సుమారుగా రూ.2 కోట్ల మేర పర్సంటేజీల రూపంలో ప్రజాధనానికి గండిపడుతుంది.

కొనుగోలు విధానం అస్తవ్యస్తం: గతంలో విద్యుతు వీధి దీపాలు, సామగ్రి కొనుగోలుకు జిల్లాస్థాయిలో టెండర్లు పిలిచేవారు. కలెక్టరు అధ్యక్షతన డీపీఓ, ఇతర జిల్లాస్థాయి అధికారులతో కూడిన కమిటీ టెండర్లు పిలిచి తక్కువ ధరకు టెండరు వేసినవారికి అనుమతి ఇచ్చేవారు. ఇతని వద్దే పంచాయతీలు సామగ్రి అంతా కొనుగోలు చేసేవారు. 2012 సంవత్సరం నుంచి ఈ కమిటీ కనుమరుగైంది. ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు కొనుగోలు చేస్తున్నారు. మేజరు పంచాయతీలు కొన్ని టెండర్లు పిలిచి (మిగతా 6వ పేజీలో)

పంచాయతీలు కొనుగోలు చేస్తున్న ధరలకు, వాస్తవ ధరలకు భారీ వ్యత్యాసం ఉంది.

	400 ఎం.హెచ్. బల్బు	400 ఎం.హెచ్. చోక్	40 వాట్స్ ట్యూబ్‌లైట్ సెట్
పంచాయతీ చెల్లిస్తున్నది (రూ.లలో)	1400	3050	1850
బహిరంగ మార్కెట్లో	800	2400	1200
వ్యత్యాసం	600	650	650



సీతానగరం పంచాయతీలో మరమ్మతుకు గురైన వీధిదీపాలు



65 వాట్స్ సీఎఫ్ఎల్ బల్బు ప్యాకింగుపై గరిష్ఠ చిల్లర ధర.రూ.650గా ఉంది. మరి కొంటున్నది ఎంతకో తెలుసా. 850కి. అంటే 200 రూపాయలు అదనం.



ఎస్.కోట మండలం ధర్మవరం మేజరు పంచాయతీలో కనీసం తేదీ కూడా లేకుండా విద్యుతు బల్బులు, తీగలు కొనుగోలు చేసినట్టు ఇచ్చిన బిల్లులు



ఖర్చే నా.. ప్రయోజనముందా?

- ఉపాధి పథకం నిర్వహణలో అడుగడుగునా లోపాలే
- జిల్లాలో నేటి నుంచి కేంద్ర బృందం పరిశీలన

చేసే పని పది మందికి ప్రయోజనం చేకూర్చాలి. పదేపదే చేయడం వల్ల ఖర్చు తప్ప ఎవరికీ ఉపయోగం ఉండదు. ఈ విషయాన్ని మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒంటబట్టించుకుంటే గ్రామాలు ఎప్పుడో అభివృద్ధికి నోచుకునేవి. ఉపాధి కల్పించడం ద్వారా గ్రామానికి ఆస్తి చేకూరేలా పథకాన్ని నిర్వహించాలని చట్టంలో ఉన్నా ఆచరణకు నోచుకోవడం లేదు. కేంద్రం ఇదే విషయంలో రాష్ట్రాన్ని సైతం తప్పుపడుతోంది. ఇందుకు జిల్లా అతీతం కాదు. జిల్లాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. గురువారం జిల్లాలో కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో కథనం.

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

జిల్లాలో ఏటా రూ.కోట్లు ఖర్చుచేశాం.. ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించడంతో అగ్రస్థానం తప్ప చేసిన ఖర్చుతో పోల్చితే ఏ మేరకు వేతనదారులకు ప్రయోజనం చేకూరిందన్న కోణంలో చూస్తే జిల్లాలో చెప్పుకోవడానికి ఏమీ లేదు. ఈ లోపాలపైనే బృందం పర్యటిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. అందుకే కేంద్ర బృందం పర్యటన విషయమై శాఖావర్గాలు వెల్లడించని పరిస్థితి ఉంది. జిల్లాలో మార్చి నెల నుంచి వేతనదారులకు వేతనాలు నిలిచిపోయాయి. అధికారులు రాష్ట్రస్థాయిలో వ్యవహారమంటూ చెబుతూవచ్చారు. వాస్తవానికి పరిశీలన నేపథ్యంలోనే బకాయిలు నిలిపివేసినట్లు తెలిసింది. జిల్లాకు రూ.45 కోట్లు వరకు వేతనదారులకు బకాయిలున్నాయి.

చేసిన చెరువులే మళ్లీ.. మళ్లీ.. : జిల్లాలో ఉపాధి పనుల్లో సింహభాగం చెరువు పనులే. జిల్లాలో తొమ్మిది వేలకు పైగా చెరువులున్నాయి. ఏటా వీటిలో మట్టి తీయడానికి రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారు. చేసిన చెరువుల్లో మళ్లీ మళ్లీ పూడిక తీతలు చేస్తున్నారు. ఏడాదికి సగటున వేతనాల రూపంలో రూ.200 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. ఏడాదికి ఆరువేల చెరువుల్లో పనులు నిర్వహిస్తున్నారు. 2006 నుంచి ఇప్పటివరకు చూసుకుంటే పథకం చెరువులు పూడికతీతకే పరిమితమవుతోంది. ఖర్చు మేరకు చెరువుల్లో అభివృద్ధి కనిపించడం లేదు. రాష్ట్రంలో (మిగతా 6వ పేజీలో)

2016-17లో జిల్లాలో ప్రగతి

వేతనదారుల సంఖ్య	కుటుంబాలు	వ్యయం	కల్పించిన పనిదినాలు	వందరోజులు పనిదినాలు	సగటు వేతనం
6,04,951	3,59,018	రూ.515.17 కోట్లు	2.36 కోట్లు	75,750 కుటుంబాలు	రూ.65.87

6లో అక్టోబరు 2న సైనిక ఎంపికలు

16లో రైతు బజార్లలో రూ.23లకే ఉల్లిపాయలు



సమీక్షిస్తున్న కలెక్టర్, చిత్రంలో జేసీ లక్కర్ తదితరులు

గృహ నిర్మాణాలకు బ్యాంకు లింకేజీ కల్పించాలి

సర్వేశాఖ పనితీరుపై క్షేత్రస్థాయిలో సమీక్షించాలి : కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహాలకు బ్యాంకు లింకేజీని కల్పించాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం రెవెన్యూ, పంచాయతీరాజ్, డ్వామా, గృహనిర్మాణం, వైద్య, పశుసంవర్ధకశాఖలపై మండల ప్రత్యేకాధికారులతో దూరదృశ్య సమావేశంలో సమీక్షించారు. నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. గిరిజన ప్రాంత లబ్ధిదారులకు లింకేజీలకు ప్రాధాన్యతివ్వాలన్నారు. రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో కౌలురైతులకు రుణ అర్హతకార్డులు జారీచేయాలన్నారు. సర్వేశాఖ పనితీరుపై క్షేత్రస్థాయిలో ఆర్డీఓలు సమీక్షించాలన్నారు. విజయనగరం డివిజనులో గంట్యాడ, బొండపల్లి మండలాల్లో సమీక్షించి మినిట్స్ సమర్పించాలన్నారు. సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లక్కర్, డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్, ప్రత్యేక ఉపకలెక్టర్ శ్రీలత, జడ్పీ సీఈఓ అనిత, వైద్య, గ్రామీణనీటిసరఫరా, పంచాయతీశాఖల అధికారులు పాల్గొన్నారు.

భాగ్యం కలగలేదు...!

★ పుర ఉద్యోగులకు ప్రశంసాపత్రం అందుకునే అవకాశం దూరం

★ జాబితా ఆలస్యంగా పంపడమేనా కారణం ?



విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ కార్యాలయ అధికారులకు, సిబ్బందికి ఈసారి స్వాతంత్ర్య దినోత్సవం అవార్డుల్ని స్వీకరించే అదృష్టాన్ని కలిగించలేదు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం అందుకునే భాగ్యం ఉద్యోగులకు కలగలేదు. ఈ సారి పురపాలక సంఘం నుంచి ఏ ఒక్క అధికారి, సిబ్బంది గాని ఈ పురస్కారాలను అందుకోలేకపోయారు. ఈ ఏడాదే తొలిసారి ఈ విధంగా జరిగిందని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ప్రతి రోజు పురపాలక సేవలు లేనిదే గడవని పరిస్థితి ఉంది. అటువంటిది ఒక్క ఉద్యోగికి కూడా ఇవ్వకపోవడానికి గల కారణాలు తెలియక సందిగ్ధంలో పడ్డారు. ప్రతి ఒక్కరూ దీనిపై చర్చించుకుంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏడాది ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ఆయా విభాగాల అధిపతులు గుర్తించి పురస్కారానికి సిఫార్సు చేస్తారు. ఆ విధంగా వెళ్లిన పేర్లను పరిశీలించి జిల్లా యంత్రాంగం ఉత్తమ ఉద్యోగులను గుర్తించి, ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేయడం ఆనవాయితీగా వస్తోంది. సాధారణంగా ఉద్యోగులు ఈ పురస్కారం అందుకోవడానికి ఆసక్తిని కనబరుస్తుంటారు.

అంతా అస్పష్టత..: తమ ఉద్యోగ జీవనంలో దీన్ని ఉత్తమ పురస్కారంగా ప్రతి ఒక్కరూ భావిస్తుంటారు. ఈనెల 9వ తేదీ లోపు జాబితాలను పంపించాలని ఉత్తర్వు వచ్చిందని కొందరు ఉద్యోగులు చెబుతున్నారు. కమిషనరు కె.కనకమహాలక్ష్మీ తన దృష్టికి 10వ తేది సాయంత్రం రాగానే ఎంపిక చేసిన పేర్లను ఆమోదిస్తూ సంతకం చేశానన్నారు. ఈ విధంగా తయారైన జాబితాను ఆన్‌లైన్‌లో సీపీఓ(చీఫ్ ప్లానింగ్ అధికారి)కి పంపించినట్లు పరిపాలనా విభాగం సిబ్బంది పేర్కొంటున్నారు. సాధారణంగా జాబితానే నేరుగా సీపీఓ కార్యాలయానికి అందజేయడం ఆనవాయితీగా వస్తోందని కొందరు ఉద్యోగులు చెబుతున్నారు. గత ఏడాది ఆన్‌లైన్‌లో పంపించినందున ఈ సారి అదే విధంగా చేశామని ఇటీవల బాధ్యతలు తీసుకున్న సంబంధిత గుమస్తా నుంచి వినిపిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారం కోసం ఎంపిక చేసిన జాబితా విషయంలో సిబ్బంది నుంచి అస్పష్ట సమాధానాలు రావడం గమనార్హం. జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీ ఉద్యోగులకు ఈ పురస్కారం లభించాల్సి ఉంది. జిల్లా కేంద్రం విజయనగరం పురపాలక సంఘ ఉద్యోగులకు ఈ గౌరవం ఈ ఏడాది దూరం కావడం పట్ల పలువురు యూనియన్ నాయకులు, ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 500 మంది ఉండే ఉద్యోగుల్లో ఏ నలుగురికి వచ్చినా సంతోషం వ్యక్తం చేసేవారమని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు వంటి పురస్కారాలు అందుకోవడం కష్టపడి పనిచేసే వారికి ప్రోత్సాహకంగా ఉంటుందనే అభిప్రాయం పలువురు నుంచి వినిపించింది.

29న తపాలా అదాలత్

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఈనెల 29న 91వ తపాలా అదాలత్ నిర్వహించనున్నట్లు తపాలా శాఖ సహాయ సంచాలకులు వైఎస్ నరసింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ రీజియన్ పరిధిలోని తపాలా వినియోగదారుల తపాలా సేవలకు సంబంధించిన వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యల పరిష్కారానికి ఈనెల 21న నిర్వహించాల్సిన అదాలత్‌ను 29న విశాఖపట్నం పోస్టుమాస్టర్ జనరల్ వారి కార్యాలయం, ఎంవీపీ బస్ కాంప్లెక్స్ పక్కన నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 14, 2017 వరకు అందిన ఫిర్యాదులపై ఆ అదాలత్‌లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ మార్పును తపాలా వినియోగదారులు గమనించాలన్నారు.

నేటి నుంచి ఫ్యా.కా. పక్షోత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వనితా ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యత పక్షోత్సవాలు గురువారం నుంచి ఈనెల 31 వరకు నిర్వహిస్తున్నట్లు నెక్ రీజియన్ ప్రాంతీయ ప్రబంధకులు పి.అప్పన్న తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆర్.ఎం., కార్యాలయంలో వనితా ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యాన్ని గోడపత్రికలు ఆవిష్కరించడం ద్వారా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్.ఎం., అప్పన్న మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాల వారికి ఈ పథకం ఎంతో ఉపయోగకరమన్నారు. తక్కువ ఖర్చుతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేలా ప్రోత్సహించడానికి గానూ ప్రయాణపు ఛార్జీలో 10 శాతం రాయితీ కల్పిస్తూ ఈ వనితా ఫ్యామిలీ కార్డు 2011లో ప్రవేశపెట్టామన్నారు. ఈ ఫ్యామిలీ కార్డుతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రెండు సంవత్సరాల పాటు 10 శాతం రాయితీతో ప్రయాణించవచ్చునన్నారు. ఈ కార్డు కలిగి ఉన్న కుటుంబ సభ్యులు ఒకేసారి అందరూ ప్రయాణించినా లేదా విడివిడిగా ప్రయాణించిన రాయితీ పొందవచ్చునన్నారు. వనితా ఫ్యామిలీ కార్డులో గల సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రమాద బీమా సౌకర్యం కూడా ఉందన్నారు. కార్డు పొందాలనుకునే వారు సమీపంలోని ఆర్టీసీ డిపోల్లో సంప్రదించి పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీటీఎం వరప్రసాద్, పీవో నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వనితా ఫ్యామిలీ కార్డు ప్రాధాన్యంపై గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఆర్.ఎం., అప్పన్న తదితరులు

హామీలే.. అమలేది?

● జిల్లాలో విద్యార్థులకు అందని సాంకేతిక విద్య ● ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుకోవడంలో వెనుకబాటు



ఇలాంటి శిక్షణలు ఒట్టిమాటేనా

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రభుతాధినేతలు పలు సందర్భాల్లో ప్రకటనలు గుప్పించడమే కాని ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. ప్రధానంగా విద్యలో పూర్తిగా వెనుకబడిపోవడం, సాంకేతిక విద్యను అభ్యశించేందుకు ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందడంలో వెనకబడిపోతున్నారు.

చీపురుపల్లి, న్యూస్‌టుడే

ఏ రంగంలో చూసుకున్నా జిల్లాది వెనుకబాటే. ఒక్క వలసలలోనే ముందంజలో ఉంది. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా విద్యలో ముందుకు సాగాలి. పేద, గ్రామీణ ప్రాంతాల యువత చదువుకోవడానికి అవకాశం కల్పిస్తే వారు అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుంది. రోజురోజుకు సాంకేతిక విద్యకు ప్రాధాన్యం పెరుగుతుంది. డిప్లొమో, ఐటీఐ కోర్సులు చేసిన యువత దాదాపు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకోగలరు. కాని జిల్లాలో ఆయా కోర్సులు చేసేందుకు ప్రభుత్వ కళాశాలలు అవసరం మేరకు అందుబాటులో లేవు. దీంతో సాంకేతిక విద్య విద్యార్థులకు అందని ద్రాక్షగానే మారింది. జిల్లాలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు అతి తక్కువగా ఉన్నాయి. విజయనగరం, బొబ్బిలి, సాలూరు, భద్రగిరిలలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు ఉన్నాయి. గత ఏడేళ్ల కిందట సాలూరుకు ఐటీఐ కళాశాల మంజూరైంది. సొంత భవనాలు నిర్మాణం కాలేదు. అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు.

బోలెడన్ని ఉద్యోగావకాశాలు: చీపురుపల్లి, కొత్తవలస, పార్వతీపురం, గజపతినగరం, నెల్లిమర్ల, ఎస్.కోట, కురుపాం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలు లేవు. ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతమైన గరివిడిలో కళాశాల ఏర్పాటు కాకపోవడంతో పదో తరగతి తరువాత ఐటీఐ చేయాలనుకునే వారికి అవకాశం లేకుండా పోతుంది. ఏళ్లు గడిచినా ఐటీఐకి డిమాండు ఉంటుంది. ఐటీఐ ప్రైవేటు కళాశాలల్లో అభ్యశిస్తే వేలాది రూపాయల రుసుం చెల్లించాల్సి వస్తుంది. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి ప్రైవేటు పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు అధికంగా లభిస్తున్నాయి. రైల్వేలో కూడా పలు పోస్టులను ప్రత్యేకంగా ఐటీఐ విద్యార్హతతో భర్తీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కోర్సులకు మంచి డిమాండు ఉన్నా అభ్యశించడానికి అవకాశం లేకుండా పోతుంది. దీనిపై ప్రభుత్వాలు, పాలకులు ఏనాడూ దృష్టిసారించిన దాఖలాలు లేవు.

పాలిటెక్నిక్ కళాశాలలు అయిదే: జీవితంలో వేగంగా స్థిరపడడానికి అవకాశం ఉండే పాలిటెక్నిక్ కోర్సులు అభ్యశించడానికి జిల్లాలో అంతగా ప్రభుత్వ కళాశాలలు లేవు. విజయనగరం, పార్వతీపురం, చీపురుపల్లి, చినమేరంగి, గుమ్మలక్ష్మిపురంలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. విజయనగరం, పార్వతీపురం మినహా మిగతా మూడు కళాశాలలు గత నాలుగేళ్ల కిందట ఏర్పాటైనవే. పదోతరగతి తరువాత డిప్లొమో కోర్సులు కోర్సుల్లో చేరి సాంకేతిక కోర్సులు చేయడం ద్వారా వెంటనే ఉద్యోగ అవకాశాలు సులభంగా సాధించవచ్చు. ఉద్యోగం చేయాలనే ఆసక్తి లేకపోతే ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ఈ సెట్ ద్వారా ప్రవేశం పొందొచ్చు. రాష్ట్ర విభజన నేపథ్యంలో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. ఈ నేపథ్యంలో డిప్లొమో కోర్సులు అభ్యశించిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వ కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో యువత ప్రైవేటు కళాశాలల్లో ప్రవేశాలు పొందుతున్నారు. ఇది పేద, గ్రామీణ ప్రాంతాల వారికి ఆర్థిక భారంగా మారుతుంది. బొబ్బిలి, గజపతినగరం, ఎస్.కోట, సాలూరులలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాల్సిన ఆశ్యకత ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. దీంతో జిల్లాకు చెందిన విద్యార్థులు డిప్లొమో కోర్సులు అందుకోలేని పరిస్థితి నెలకొంది.



"జిల్లాలో ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు ఏర్పాటైతే విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రస్తుతం సాంకేతిక కోర్సులకు మంచి డిమాండు ఉంది. ఈ కోర్సులు అభ్యశిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వెనుకబడిన జిల్లా అయినందున జిల్లాలో మరిన్ని కళాశాలలు ఏర్పాటు కావాల్సి ఉంది."

- జానకీరామ్, ప్రధానాచార్యులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, చీపురుపల్లి

మరణంలోనూ వీడని బంధం

గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి



పాలవలస
పెద్ద ముత్యాలు



నారాయణమ్మ

సాలూరు, న్యూస్‌టుడే: పెళ్లి చేసుకుంది మొదలు వృద్ధాప్యం వరకు ఆ దంపతులు ఒకరిని విడిచి మరొకరు ఉండలేదు. చివరకు మరణంలోనూ కలిసే ఉంటూ వెళ్లిపోయారు. గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు కన్నుమూసిన సంఘటన సాలూరులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. సాలూరు పట్టణం బంగారమ్మ కాలనీకి చెందిన పాలవలస నారాయణమ్మ (70) బుధవారం ఉదయం 7.30 గంటలకు అనారోగ్యంతో మృతి చెందింది. మధ్యాహ్నం అంత్యక్రియలకు బంధువులు ఏర్పాట్లు చేస్తున్నారు. భార్య మరణంతో దుఃఖంలో ఉన్న నారాయణమ్మ భర్త పాలవలస పెద్ద ముత్యాలు (78) మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో కన్నుమూశాడు. ఒకేరోజున భార్యాభర్తలు మృతి చెందడంతో కుటుంబంలో విషాధం అలుముకుంది. పెద్ద ముత్యాలుకు నారాయణమ్మ మొదటి భార్య కాగా వీరికి సంతానం లేకపోవడంతో అతను సింహాచలమ్మను రెండో వివాహం చేసుకున్నారు. వీరికి నలుగురు ఆడపిల్లలు సంతానం కాగా అందరికి పెళ్లిళ్లు జరిగి వెళ్లిపోయారు. ప్రస్తుతం ముత్యాలు అతని ఇద్దరు భార్యలు ఒకేచోట ఉంటున్నారు.

18న గోమాతకు పూజలు

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: ఈ నెల 18వ తేదీ శ్రావణ శుక్రవారం రోజున గోమాత భక్తులు, జంతు ప్రేమికులు, మహిళా పేరంటాళ్లతో గోమాతకు పూజలు, ఊరేగింపు కార్యక్రమం చేపడుతున్నట్లు గోవు, జంతు సరంక్షణ సంఘ జిల్లా అధ్యక్షులు సూర్యరామ్ తెలిపారు. బుధవారం అండేద్కర్‌భవన్‌లో ఏరాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు కోట వద్ద నుంచి గోమాత ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమవుతుందని, మూడు లాంతర్లు మీదుగా పైడితల్లి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని గోపూజ జరుగుతుందన్నారు. అనంతరం గంటస్తంభం, కన్యకాపరమేశ్వరి కోవేల, జగన్నాథస్వామి ఆలయాల వద్ద గోపూజలు ఉంటాయన్నారు. నెల రోజుల నుంచి జిల్లాలో కలెక్టర్, ఎస్పీల సహకారంతో పశువుల అక్రమ రవాణా, వధలను పూర్తిగా అరికట్టడం జరిగిందన్నారు. దీన్ని గోమాత విజయంగా బావించి ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మద్దిల సొంబాబు, ఉపాధ్యక్షులు గండికోట శాంతి, టి.శ్రీనివాసరావు, పనస బంగార్రాజులు పాల్గొన్నారు.

వ్యాధులు లేని సమాజ నిర్మాణం అందరి బాధ్యత

● జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ ● గజపతినగరం ఘనవ్యర్థాల తయారీ కేంద్రంలో శిక్షణ ప్రారంభం

గజపతినగరం, న్యూస్‌టుడే: మంచి ఆహారం తీసుకుని, పోషక విలువలు కలిగి ఉంటున్నప్పటికీ ఆరోగ్యం అందని ద్రాక్షలా మారుతోందని వ్యాధులు లేని సమాజాన్ని తయారు చేసేందుకు ప్రతి వ్యక్తి బాధ్యత వహించాలని జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ అన్నారు. బుధవారం గజపతినగరం ఘనవ్యర్థాల నుంచి సంపద తయారీ కేంద్రంలో తొలిసారిగి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించగా ఆయన హాజరయ్యారు. ప్రస్తుతం చెత్త పేరుకుపోవడం వల్ల వ్యాధులు అధికమవుతున్నందున, చెత్తను క్రమపద్ధతిలో లేకుండా చేయడం వల్ల అనేక వ్యాధులకు ప్రజలను దూరం చేయవచ్చన్నారు. అందుకు ప్రభుత్వం ప్రతి పంచాయతీలో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందని తెలిపారు. జిల్లాలో ఇందుకు సుశిక్షుతులైన వ్యక్తులను నియమించి వనరుల కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో తొలిసారిగా శిక్షణ కేంద్రంగా ఎంపికైన గజపతినగరం నాలుగు మండలాలకు చెందిన పంచాయతీల ప్రతినిధులకు శిక్షణ ఇస్తుందన్నారు. సమాజంలో మార్పులు తీసుకువచ్చేందుకు అంతా కలసి పనిచేయాలన్నారు. గజపతినగరం క్లస్టరులో గల ఆరు మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఏపీడీ వెంకటాచలం అన్నారు. జిల్లా వనరుల కేంద్రం సూచనలు, సలహాల మేరకు అమలు చేస్తున్న కార్యక్రమాల్లో గజపతినగరం పంచాయతీ ముందుగా శిక్షణ కేంద్రంగా ఎంపికైందని డీఆర్పీ సత్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో గజపతినగరం, దత్తిరాజేరు మండలాల ఎంపీడీఓలు ఎస్.కృష్ణవేణి, కేవీఆర్ పట్నాయక్, గజపతినగరం తహసీల్దార్ బి.శేషగిరిరావు, ఈఓఆర్డీలు, ఏపీఓలు తదితరులు పాల్గొనగా, కేంద్రాన్ని తయారు చేసేందుకు, ఘనవ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి విక్రయాలు చేసేందుకు, తడి చెత్త నుంచి వానపాముల ఎరువు తయారీకి తీసుకున్న చర్యలను గ్రామ సర్పంచి నరవ ఆదిలక్ష్మి, కార్యదర్శి సుగుణాకరరావు, డీఆర్పీలు కె.శేషుబాబు, శ్రీకాంత్, ఇతర సిబ్బంది తెలియజేశారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ


ఎస్సీలపై దాడి కేసులో ఏడుగురి అరెస్టు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో దళిత యువకులపై దాడి కేసులో ఏడుగురిని బుధవారం ఉదయం అరెస్టు చేసి రిమాండుకు తరలించామని ఎస్.కోట సీఐ బండారు రమణమూర్తి తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయలేదంటూ దళితులు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించడంపై ఆయన స్పందించారు. బుధవారం ఉదయమే ఏడుగురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. ఈ కేసులో చర్చించడానికి దళిత నాయకులు గాని బాధితులు గాని తనను కలవలేదన్నారు. ర్యాలీ, ధర్నా వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. బాధితులకు ఏమైనా ఇబ్బందులుంటే తనను కలిసి సమస్య తెలియజేయవచ్చన్నారు.

పోలీసు మిత్రలను తొలగిస్తున్నాం: దళితులపై దాడి కేసులో నిందితులు పోలీసు మిత్రలుగా ఉన్నారంటూ బాధితుల ఆరోపణలపై సీఐ మాట్లాడుతూ ఎస్.కోట పట్టణంలో పోలీసు మిత్రలందరినీ విధుల్లోంచి తొలగిస్తున్నామన్నారు. పోలీసు మిత్రలే కాదు పోలీసులైనా సరే చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. పట్టణంలో ఇక ఎవరూ పోలీసు మిత్రలు ఉండరన్నారు. పోలీసు మిత్రలని పేరు చెప్పుకొని తిరిగినా, ఏమైనా కార్యకలాపాలు చేపడితే తన దృష్టికి తేవాలన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఏమైనా తమ ఫిర్యాదులు, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. తనను నేరుగా గాని, ఫిర్యాదు రూపంలో గాని తెలియజేయాలన్నారు.

సైనికుల సేవ మరువలేనిది

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: దేశ సరిహద్దులలో నిరంతరం ప్రాణాలకు తెగించి పని చేస్తున్న సైనికుల సేవ మరువలేనిదని విజయనగరం పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ రాజా శిఖామణి అన్నారు. మయూరి కూడలి వద్ద స్టూడెంట్స్ హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను, వారి కుటుంబ సభ్యులను సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి శరీరాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సామాజిక సేవలో కొంత సమయాన్ని గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే కళాశాల ప్రిన్సిపల్ టి.ఆదిబాబు, స్టూడెంట్స్‌ల హెల్పింగ్ వ్యవస్థాపకులు సుధీర్, కోశాధికారి శివకృష్ణ, సభ్యులు సుశ్మిత, అబు మౌనిక, గౌరీ శంకర్, పద్మావతి, సత్య, నోబెల్ సాయి తదితరులు పాల్గొన్నారు.



మాజీ సైనికుల దంపతులను సత్కరిస్తున్న నిర్వాహకులు

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్డ్: 140; స్కిన్‌లెస్: 150;
వెన్‌కాబ్: లైవ్: 87; డ్రెస్డ్: 122; స్కిన్‌లెస్: 144, సుగుణ: లైవ్ 90; డ్రెస్డ్: 131; స్కిన్‌లెస్: 153.

శృంగవరపుకోట


పట్టణంలో సినిమాలు

● **ఎస్.కోటలో..** శ్రీనివాస: నేనే రాజు నేనే మంత్రి వెంకటేశ్వర: జయ జానకి నాయక ● **కొత్తవలసలో..** శ్రీజయా(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీనరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, రాజా సినీమాక్స్(ఏసీ డీటీఎస్): లై

104 వైద్య సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో గురువారం 104 వైద్యసేవలు లభిస్తాయి. లక్కవరపుకోట, బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని చందులూరు, ఆర్.వి.పాలెం, తిమిడి, శివరామరాజుపేట గ్రామాలలో వైద్యసిబ్బంది సేవలు అందిస్తారు.

సైకిళ్లు ఇచ్చారు.. షెడ్లు మరిచారు



ధర్మవరం ఉన్నత పాఠశాల ఆవరణలో సైకిళ్లు

- ఎండలోనే ఉంచేస్తున్న వైనం
- పాడైపోతున్నాయని బాలికల మొర

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: బాలికలు విధిగా పాఠశాలలకు వచ్చేందుకు ప్రభుత్వం 'బడికొస్తా' కార్యక్రమం అమల్లోకి తెచ్చి తొమ్మిదో తరగతి చదువుతున్న వారికి సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేసింది. దీంతో వారిలో పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి పెరిగినప్పటికీ సైకిళ్లు ఎండకు ఎండుతూ వానకు తడిచి పాడైపోతుండడంతో వాటిని బాగుజేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ, జిల్లాపరిషత్తు, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న వారిలో అర్హులైన విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. దాదాపు అన్ని ఉన్నత పాఠశాలలకు సంబంధించి షెడ్‌లు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. నియోజకవర్గంలో కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలు కొంతవరకు నయం. మిగతా పాఠశాలల్లో పూర్తిస్థాయిలో షెడ్‌లు లేవు. నియోజకవర్గంలో కస్తూర్బా పాఠశాలలను మినహాయిస్తే మిగిలిన వాటికి సంబంధించి 1,138 సైకిళ్లు పంపిణీ చేశారు.

ఎస్.కోట: ఈ మండలంలో వీరనారాయణం, కొట్టాం, తిమిడి, ధర్మవరం, ఎస్.కోటలో ప్రభుత్వ పాఠశాల, ఆర్‌సీఎం, బాలికోన్నత పాఠశాలలున్నాయి. 287 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. పై పాఠశాలల్లో ఎక్కడా షెడ్‌లు లేవు. ఆరుబయట, చెట్లకింద సైకిళ్లు ఉంచుతున్నారు.

వేపాడ: ఈ మండలంలోని ఉన్నత పాఠశాలలకు సంబంధించి బొద్దాంలో 12, వేపాడలో 33, నీలకంఠారాజుపురంలో 24, సోంపురంలో 36, వావిలపాడులో 7, బక్కునాయుడుపేటలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 48 మంది పిల్లలకు సైకిళ్లు పంపిణీ చేశారు.

లక్కవరపుకోట: ఈ మండలంలోని ఉన్నత పాఠశాలలకు సంబంధించి కొట్యాడలో 47, లక్కవరపుకోటలో 35, గొల్జాంలో 33, కళ్లేపల్లిరేగలో 22, చందులూరులో 30, గంగుబూడిలో 19, ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు 48 సైకిళ్లు పంపిణీ చేశారు.

జామి: ఈ మండలంలో ఉన్నత పాఠశాలలకు సంబంధించి కుమరాంలో 67, అలమండలో 28, జామిలో 103, లొట్లపల్లిలో 27, విజినిగిరిలో 7 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఇందులో కుమరాంలో నాలుగు, జామిలో నాలుగు, లొట్లపల్లిలో రెండు సైకిళ్లు మిగిలినట్లు మండల విద్యాశాఖాధికారిణి పేర్కొన్నారు.

కొత్తవలస: ఈ మండలంలో ఉన్నత పాఠశాలలకు సంబంధించి కంకటాపల్లిలో 22, దెందేరులో 41, వియ్యంపేటలో 51, కొత్తవలసలో 74, ఆదర్శ పాఠశాలకు 45 సైకిళ్లు పంపిణీ చేశారు.



★ ఈ అమ్మాయి పేరు **గనిరెడ్డి మణి.** గంట్యాడ మండలం మధుపాడ నుంచి ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు వస్తోంది. గతంలో ఆటోలో వచ్చేది. సైకిల్ ప్రభుత్వం సమకూర్చడంతో ఆనందపడింది. ఆటో బెడదపోయింది. సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యం కూడా బాగుంటుందనుకుంది. ఇంటిదగ్గర నుంచి నేరుగా పాఠశాలకు 40 నిమిషాల్లో వస్తోంది. షెడ్ లేకపోవడంతో ఆరుబయట అందరం సైకిళ్లు ఉంచుతున్నాం. ఎండకు ప్యాచీలు పడుతున్నాయి. షెడ్ నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తోంది.



★ ఈ అమ్మాయి పేరు **జి.ధనుష.** తొమ్మిదో తరగతి చదువుతోంది. వేములాపల్లి గ్రామానికి చెందిన ఈ విద్యార్థిని ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు అర్ధగంటలో సైకిల్‌పై వస్తోంది. గతంలో ఆటోమీద రావడం, స్నేహితురాలి సైకిల్‌పై గాని పాఠశాలకు వచ్చేది. ఇప్పుడు తనకంటూ సొంత సైకిల్ ఉన్నప్పటికీ ఎండకు ఎండి, వానకు తడిచి ప్యాచీలు పడడం, గాలి లీకు కావడం అవుతోందని తెలిపింది. షెడ్ ఉంటే ఈ బాధ ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేసింది.

"మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలకు సంబంధించి 287 మంది పిల్లలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఇందులో ధర్మవరం, ఎస్.కోట జిల్లాపరిషత్తు బాలికోన్నత పాఠశాలలో చెరో నాలుగు చొప్పున సైకిళ్లు మిగిలిపోయాయి. వీటిని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపేస్తున్నాం."

– బి.అప్పారావు, మండల విద్యాశాఖాధికారి, ఎస్.కోట

"జిల్లా మొత్తంమీద 34 మండలాల్లో 9,874 మంది బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశాం. ప్రభుత్వపరంగా షెడ్డుల నిర్మాణానికి ఎటువంటి ఆదేశాలు రాలేదు. దాతలు విరాళాలు ఇచ్చి ప్రోత్సహిస్తే నిర్మించడానికి అవకాశం ఉంటుంది. పంచాయతీ పరంగా నిర్మిస్తే మంచిది. ఎన్‌ఆర్‌ఐలు ముందుకు వచ్చి నిర్మిస్తే బాగుంటుంది. సుమారు 10 వేల సైకిళ్లు పంపిణీ చేస్తే 100 నుంచి 150 వరకు మిగిలిపోయాయి. వాటిని అర్హులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేస్తాం."

– జె.అరుణకుమారి, జిల్లా విద్యాశాఖాధికారిణి

1,726 హెక్టార్లలో వరి ఉభాలు

తిమిడి, వసి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలతో మండలంలో వరి ఉభాలు బాగానే అవుతున్నట్లు వ్యవసాయాధికారిణి చుక్క నీలవేణి తెలిపారు. బుధవారం తిమిడి, వసి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలం మొత్తం మీద 4,242 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు కావాల్సి ఉండగా ఇప్పటివరకు 1,726 హెక్టారులలో ఉభాలు పూర్తి అయినట్లు పేర్కొన్నారు. తాటిపూడి జలాశయం పరిధిలోని సీతారాంపురం, గోపాలపల్లి, చామలాపల్లి పంచాయతీలలో ఉభాలు శతశాతం పూర్తి అయినట్లు తెలిపారు. యంత్రాలతో ఉభాలు వేసే పొలాలను పై రెండు గ్రామాలలో పరిశీలించారు.

బల్లంకి, బానాది(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని వరి పొలంలో అగ్గితెగులు అధికంగా కనిపిస్తుందని వ్యవసాయాధికారిణి ఎ.బి.ఎం.శిరీష బుధవారం తెలిపారు. బల్లంకి, బానాది పంచాయతీలోని ఎం.సింగవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్గి తెగులు సోకిన ఆకులపై తుప్పు మచ్చలు వస్తాయన్నారు. దీని నివారణకు సూడోమోనాస్ 3 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఆ జడ్పీటీసీ సభ్యుని వైఖరి సరికాదు

జామి తెదేపా నాయకులు

జామి, న్యూస్‌టుడే: జడ్పీటీసీ సభ్యుడు బండారు పెదబాబుకు మతిభ్రమించిందని జామి తెదేపా నాయకులు మండిపడ్డారు. బుధవారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జడ్పీటీసీ సభ్యుడు ఎమ్మెల్యే కె.ఎ.నాయుడిపై విమర్శలు చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. లగుడు సింహాద్రిపైనా పలు ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిపై తప్పుడు ఫిర్యాదులు చేశారని, జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇటీవల మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు కారును అడ్డుకోవడం గమనార్హమన్నారు. ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు కొత్తలి సూర్యారావు, రెడ్డి పైడిబాబు, ధనియాల పైడిరావు ఎన్నింటి అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు ఎల్.అప్పారావు, కడియాల గోపి, మొకాస కొత్తవలస, జన్నివలస గ్రామ సర్పంచులు పి.స్వామినాయుడు, వి.అప్పలనాయుడు, దరిమిరెడ్డి నరసింహనాయుడు, రాయవరపు శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో పాఠశాల ప్రథములుగా నిలిచిన ఇద్దరు విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురు ప్రోత్సాహకాలు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మి బుధవారం తెలిపారు. కె.శిరీష, బి.అనిల్‌లకు కొడవగంటి బసవరాజు మెమోరియల్, సబ్బవరపు దేముడమ్మ మెమోరియల్ వారు చెరో వెండిపతకం, అల్లంకి బసవరాజు, సూర్యప్రకాష్, మండా జోగారావు మాస్టారు, ఉప్పల బంగారురాజు రూ.1,116 నగదు అందజేశారన్నారు.

మంత్రి వ్యాఖ్యలపై నిరసన

కొత్తవలస, న్యూస్‌టుడే: రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి నంద్యాలలో మంగళవారం దళితులు, ఆదివాసీలపై చేసిన వ్యాఖ్యల పట్ల దళిత సంఘాల నుంచి నిరసన వ్యక్తం అవుతుంది. ఈ వ్యాఖ్యలను బీఎస్పీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బోను కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. దళితులు, ఆదివాసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి చిత్తశుద్ధి ఉంటే ఆదినారాయణరెడ్డిని తక్షణం మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలను కొత్తవలస మండల దళితుల ఐక్య వేదిక తరపున తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ నాయకులు యల్లపు నగేష్ ఉన్నారు. ఎస్సీ, ఎస్టీలను కించపరిచిన రాష్ట్ర మార్కెటింగు శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏ.పి. దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడి అచ్చారావు బుధవారం డిమాండు చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

పతక విజేతకు సత్కారం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణానికి చెందిన 76 సంవత్సరాల వయసు గల ఎ.సూర్యనారాయణను స్థానిక పుణ్యగిరి వాకర్సుక్లబ్ మంగళవారం ఘనంగా సన్మానించింది. ఈయన 75+ విభాగంలో 5 కి.మీ. పరుగులో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. ఈయన్ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు బుగత వెంకటేశ్వర్రావు, కార్యదర్శి ఆర్.అప్పలనాయుడు, ఎ.మల్లేశ్వర్రావు, డాక్టరు ఆర్.త్రినాథరావు, సుబ్బారావుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

రక్షణ కల్పించాలంటూ దళితుల ర్యాలీ



ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి తరలివస్తున్న దళితులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: తమకు రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేయాలని కోరుతూ డీబీఎస్‌యూ ఆధ్వర్యంలో దళితులు బుధవారం ఉదయం పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. డీబీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి పి.చిట్టిబాబు ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎస్సీకాలనీ నుంచి ర్యాలీగా పోలీసు స్టేషను మీదుగా దేవీగుడి కూడలికి చేరుకొని మానవహారంగా ఏర్పడి వాహనాల రాకపోకలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా దళితులపై దాడులు అరికట్టాలని, నిందితులను అరెస్టు చేయాలని, రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ ఎం.అరుణకుమారికి వినతిపత్రం అందజేశారు. డీబీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు, మాల మహానాడు నాయకులు యాగాటి వెంకటరమణ, గంటా శంకర్ తదితరులు మాట్లాడుతూ ఈ నెల 6న దళిత యువకులు యాగాటి యశంత్, కడారి జయశంకర్‌లపై అగ్రకులాలకు చెందిన వి.బాలు, మురళీ, కృష్ణకాంత్ తదితరులు దాడిచేసి కొట్టి గాయపర్చారన్నారు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులపై పోలీసు స్టేషనులో పోలీసుల సమక్షంలో దాడికి దిగడం, బాధితులను బెదిరించడం చేశారన్నారు. నిందితులు 9 మందిని తక్షణం అరెస్టు చేయాలని, రక్షణ కల్పించాలని, నిందితులకు పోలీసులు సహకరించడం మానుకోవాలని, నిందితులుగా ఉన్నవారిని 'పోలీసు మిత్ర' నుంచి తొలగించాలని డిమాండు చేశారు. భారీగా దళిత యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎస్సీలను కించపరిస్తే చరిత్రహీనులే

వేపాడ, న్యూస్‌టుడే: అంబేడ్కర్ వారసులైన ఎస్సీలను కించపరిచే వారంతా చరిత్రహీనులుగా మిగిలిపోతారని దళిత ఉద్యమ నేత ఆతవ ఉదయభాస్కర్ బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలను చులకనగా మాట్లాడిన రాష్ట్ర మార్కెటింగు శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం కింద కేసు నమోదు చేయాలంటూ డిమాండు చేశారు. రాజ్యాంగపరమైన హక్కులను ఎస్సీలకు ఇవ్వకుండా చదువుకు పనికిరారని, రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారంటూ దుయ్యబట్టారు. తక్షణమే ఆదినారాయణరెడ్డి శాశ్వత సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ డిమాండు చేశారు.

శృంగవరపుకోట



నేడు కుంకుమ పూజలు

మంగళపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: మంగళపాలెం శివాలయం సమీపంలో గల శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం(మూడు గుళ్లు)లో గురువారం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెంకటరావు బుధవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు పూజ మొదలవుతుందని, పూజా సామగ్రిని నిర్వాహకుల తరపున ఉచితంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని కోరారు.

ముఠా కార్మికుల సమ్మెబాట


నినాదాలు చేస్తున్న ముఠా కార్మికులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలోని ముఠా కార్మికులు బుధవారం నుంచి సమ్మెబాట పట్టారు. గతంలో కుదుర్చుకున్న ఒప్పందకాలం పూర్తయి ఏడాది దాటినందున కొత్త ఒప్పందం చేసుకోవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ధరలు పెంచాలని, ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మిక సంఘం కంగా స్పందించడాన్ని వీరు తీవ్రంగా ఖండించారు. వ్యాపారం తగ్గిందని, ప్రస్తుత వ్యాపారాలు గడ్డు పరిస్థితుల్లో ఉన్నాయని ఇటువంటి స్థితిలో సామరస్యంగా చర్చించుకుని నిర్ణయం తీసుకోవడం ఉభయులకు శ్రేయస్కరమని వర్తక సంఘం తెలియజేయడాన్ని గర్హించారు. గత ఒప్పంద సమయంలో మరలా సీఐటీయూ తరపున ఇదివరకు నోటీసు జారీచేసినా దీనిపై వర్తక సంక్షేమ సంఘం స్పందించనందున సమ్మె చేపట్టినట్లు వారు విలేకరులకు తెలిపారు. కార్మిక సంఘాన్ని విడిచిపెట్టి ముఠా కార్మికులు(కళాసీలు)గా తమతో ఎప్పుడైనా సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి సామరస్యంగా చర్చించుకోవడానికి వర్తక సంఘం సిద్ధంగా ఉన్నట్లు రాత పూర్వ మరలా పెంచకుండా ఉండడానికి వీలుగా ఒకేసారి 40 శాతం పెంచినట్లు పేర్కొనడాన్ని ఖండించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా వర్తక సంఘం కౌంటర్ డిమాండ్‌లు పెట్టడాన్ని ముఠా కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తున్న సీఐటీయూ ఎస్.కోట డివిజన్ కమిటీ కార్యదర్శి డేగల అప్పలరాజు గర్హించారు. ముఠా కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గొర్లె కృష్ణ, సూరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. 2016 ఏప్రిల్‌తో పాత ఒప్పంద గడువు ముగిసిందని, కొత్తగా రూ.100కి 90 పైసలు పెంచాలని, కొత్త ఒప్పందాన్ని 2016 మే నుంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీరు సమ్మె చేస్తున్నారు. ముఠా కార్మికుల సమ్మెతో వర్తకులే లోడ్‌లు దించుకునే ప్రయత్నం చేస్తుండడంతో వీరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

నేడు రైతు సేవలో రెవెన్యూ సదస్సు

కిల్తంపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ కార్యాలయంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దారు ఎం.అరుణకుమారి తెలిపారు. సంబంధిత రైతులు తమ భూసమస్యల కోసం సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఇచ్చినప్పుడు విధిగా రశీదు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సదస్సు ఉంటుందన్నారు.

రేగ(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని రేగ గ్రామంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జె.రాములమ్మ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. భూసమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

జామి, న్యూస్‌టుడే: జడ్డేటివలస, జాగారం గ్రామాల్లో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు కె.ఆనందరావు బుధవారం తెలిపారు. ఈ సదస్సుల్లో రైతులకు రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరిస్తామని చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


సదస్సును జయప్రదం చేయాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: ఈ నెల 26వ తేదీన కాకినాడలో అ.ఆ. ఫౌండేషన్ నిర్వహిస్తున్న 4వ రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని స్థానిక అధ్యక్షులు ఎం.అప్పారావు, కన్వీనర్ డి.శ్రీనివాస్, కార్యదర్శి గుర్రాల రాంబాబు, గాడి వాసుదేవరావు, పి.ఉమాదేవి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు, మేధావులు, అంబేడ్కరీయులు, ఉద్యోగ సంఘ నాయకులు విధిగా హాజరు కావాలని కోరారు. ఇందుకు సంబంధించి గోడపత్రికలను బుధవారం విడుదల చేశారు. ఈ సదస్సులో ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు భరోసా కల్పించడం, తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అంశంపై 23 సంవత్సరాలుగా చేస్తున్న అనుకూల, వ్యతిరేక ఉద్యమాలు ఎలాంటి ఐక్యతను సాధించాయి, ఎవరికి ప్రయోజనం కలిగించాయి చర్చించనున్నట్లు తెలిపారు.


గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మత్స్యశాఖ ద్వారా ప్రభుత్వం అధిక రాయితీలు ఇస్తుందని అర్హులు సద్వినియోగ చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చెప్పారు. బుధవారం ఆమె శివరామ రాజుపేటకు చెందిన మొయ్యి దేవ, కసిరెడ్డి అప్పారావు, వెంకటరమణపేటకు చెందిన పెందుర్తి అప్పలస్వామిలకు మత్స్యశాఖ ద్వారా లభించిన ద్విచక్ర వాహనాలు, చేపల అమ్మకాలకు వినియోగించే పరికరాలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీలకు మత్స్యశాఖ మరింతగా రాయితీలు అందజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేపాడ, ఎస్.కోట మండల తెదేపా అధ్యక్షులు శానాపతి తాతారావు, జీఎస్ నాయుడు, సర్పంచుల సంఘ అధ్యక్షులు గోగాడ సత్యం, ఎస్.కోట తెదేపా నాయకులు రాయవరపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.


రాయితీ సామగ్రిని లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రతి పంచాయతీకి భవనం

భీమాళి(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: సాంకేతికంగా అన్నివిధాలా అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం ఆమె భీమాళి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించతలపెట్టిన పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రగతి పనులలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచి గుల్లిపల్లి రామునాయుడు, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెల్లింపు

కుంపల్లి(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని కుంపల్లి గ్రామానికి చెందిన డెక్క శ్రీరామ్మూర్తి దహన సంస్కారాల నిమిత్తం రూ.5000 తక్షణ సహాయాన్ని అందించినట్లు వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ బుధవారం తెలిపారు. చంద్రన్న బీమా పాలసీదారుడైన శ్రీరామ్మూర్తి విశాఖలోని ఒక గోడౌనులో కలాసీగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రమాదవశాత్తు మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు గ్రామపెద్ద దొగ్గ సూరిదేముడు చేతుల మీదుగా మృతుడి భార్య చెల్లయ్యమ్మకు రూ.5000 అందించారు. బీమామిత్ర ఉన్నారు.

తగ్గనున్న మంచినీటి సరఫరా

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపం మంచినీటి ట్యాంకుల వద్ద వాల్వ్ విరిగిపోవడంతో వచ్చే రెండు రోజుల పాటు పట్టణంలోని కొన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా తగ్గుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యకిశోర్ తెలిపారు. ఎస్సీకాలనీ, గౌరీశంకర్ కాలనీ, గౌరీనగర్, పెట్రోల్‌బంకు, బాలాజీనగర్, రామ్‌నగర్, కోటవీధి, ముస్లింవీధి, గేదెలవీధి, జీసీసీ రోడ్డు, కోఆపరేటివ్ స్టోర్సు తదితర ప్రాంతాల్లో మంచినీరు సరఫరా తక్కువగా ఉంటుందన్నారు. రెండు రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించి యథావిధిగా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ విషయాన్ని పట్టణ వాసులు గుర్తించాలన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర వ్యాప్త చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు కోరారు. మంగళవారం రాత్రి ఎస్.కోటలో సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశమయ్యారు. ఈ యాత్ర బుధవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైందని సెప్టెంబరు 15 వరకు నెల రోజుల పాటు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బాధితులకు డిపాజిట్లను తిరిగి ఇప్పించాలని, ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలకు పరిహారం రూ.5 లక్షలు అందించాలని తదితర డిమాండ్లతో చేపడుతున్న పోరులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు మద్ది కృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం, అగ్రిగోల్డ్ కస్టమర్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎ.వి.రమణ, సత్యనారాయణ, బి.శ్రీనివాసరావు, వై.సతీష్, సన్యాశిరావు, గున్నేశ్వరరావు పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కామేశ్వరరావు తదితరులు

ఉపాధ్యాయునికి వీడ్కోలు

అప్పన్నపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: అప్పన్నపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలు పనిచేసి ఇటీవల ఇదే మండలం గనిశెట్టిపాలెం ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుని ఏడువాక అచ్యుతాంబకు వీడ్కోలు సభ బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.అక్కునాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు తిక్కాన చినదేముడు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ తిక్కాన అప్పలనాయుడు, యూటీఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.వెంకటనాయుడు, ఉపాధ్యాయులు సీహెచ్ నిర్మలాదేవి, మునిరాం ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు పండితులు విజయలక్ష్మి పాల్గొని ఆమెను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు శోభ హైమావతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో ఏడాది ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం ఈ ఏర్పాట్లను హైమావతి, ఉత్సవ కమిటీ సభ్యులు పరిశీలించారు. హైమావతి మాట్లాడుతూ ఈ ఏడాది మండల గణపతిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. భారీవృక్షం ఏర్పాటు చేసి దానిపై 41 గణపతి విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న, మండల ఉపాధ్యక్షులు నానిగిరి రమణాజీ, గణేష్, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు రామకోటి, సర్పంచులు రవిశంకర్, రెడ్డి భవాని, పట్టణ తెదేపా అధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకుడు మద్ది కృష్ణ, శ్రీనాధు వెంకన్నబాబు, ఎ.ఎస్.వెంకట్రావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ పురస్కారం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట ఈపీడీసీఎల్ సెక్షనులో ఎస్.కోట లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ఎన్.రమణ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి పురస్కారానికి ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈపీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. జిల్లా నుంచి ఐదుగురు ఈ పురస్కారాలు అందుకోగా లైన్‌మెన్ విభాగంలో రమణ ఒక్కరే ఎంపిక కావడం గమనార్హం. ఈయన్ని అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.


సీఎండీ ఎం.ఎం.నాయక్ నుంచి పురస్కారం అందుకుంటున్న రమణ

ఏపీపీకి అభినందనలు


జూనియర్ సివిల్‌జడ్జి ప్రదీప సమక్షంలో ఏపీపీ కేశవరావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న న్యాయవాద సంఘం ప్రతినిధులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న పి.కేశవరావు జిల్లాలో ఉత్తమ ఏపీపీగా ఎంపిక అయినందుకు కోర్టులో బుధవారం ఆయనను అభినందించారు. వరుసగా రెండుసార్లు ఉత్తమ ఏపీపీగా ఎంపిక కావడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. జూనియర్ సివిల్‌జడ్జి పి.ప్రదీప సమక్షంలో కొత్తవలస న్యాయవాదుల సంఘం తరపున అధ్యక్షులు కె.మహేశ్వరరావు, కార్యదర్శి ఎం.వి.ఎస్.గిరిబాబుతో పాటు ఏజీపీ గొడుగుల మహేంద్ర అభినందించారు.

ఖర్చేనా.. ప్రయోజనముందా?

(మొదటిపేజీ తరువాయి) జిల్లాలో చెరువుల ద్వారా సాగు అధికం. చాలా వరకు చెరువుల ఆక్రమణలతో కుచించుకుపోతున్నాయి. గతంలో పథకం ద్వారా ఆక్రమణల తొలగింపునకు చేపట్టిన చర్యలు పడకేశాయి. 60 శాతం వేతనాలకు, 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ కింద కేటాయించిన మొత్తాలు గడిచిన ఒకటి రెండు సంవత్సరాలు మినహాయిస్తే అంతకు ముందు సంవత్సరాల్లో ఖర్చుకాని పరిస్థితి నెలకొంది. చంద్రన్న బాటకోసం కొంత వెచ్చించడంతో ప్రగతి కనిపించింది. జిల్లాలో 2006- 2017 ఆగస్టు వరకు రూ.3415 కోట్లు ఖర్చు చేశారు.

జిల్లాలో వైఫల్యాలివే..:

● సామాజిక తనిఖీల్లో అక్రమాలు జరిగినట్లు రుజువైనా రికవరీలు నిర్వహించిన పరిస్థితి లేదు. వీటిలోనూ బాధ్యులపై చర్యలు విషయంలో ఒక్కొక్కరి పట్ల ఒక్కో రకంగా వ్యవహరిస్తున్నారు. కోటి రూపాయలకు పైగా దుర్వినియోగం జరిగితే రూ.40 లక్షలకే రికవరీ పరిమితమైంది. రికవరీల పేరుతో కొందరిని తొలగించిన పరిస్థితులున్నాయి. రూ.లక్షల్లో రికవరీలున్న వారిపై ఏళ్లుగా చర్యలకు వెనుకాడుతున్నారు.

● క్షేత్రస్థాయిలో అధికారులు, ఉద్యోగులు బదిలీల వ్యవహారంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఇటీవల కాలంలో రచ్చకెక్కుతోంది. తాజాగా తెర్లాం, గంట్యాడ, రామభద్రపురం, పాచిపెంట ఏపీఓల వ్యవహారంలో అధికారులు అనుసరించిన తీరే ఇందుకు అద్దంపడుతోంది. గత అధికారులు బదిలీ వారిని వెనక్కి తీసుకురావడం, తొలగించిన వారికి అందలమెక్కించిన సందర్భాలు చోటు చేసుకున్నాయి. భార్య, భర్తలను ఒకే చోట ఏపీఓ, ఈసీలుగా కొనసాగించిన పరిస్థితి ఉంది.

● జిల్లాలో ఏటా లేబర్ బడ్జెట్‌లో రూపొందిస్తున్న పనులు అసంపూర్తిగా నిలిచిపోతున్నాయి. ప్రతిపాదించిన పనులు తదుపరి ఆర్థికంలో చేపట్టేందుకు అవకాశం లేకపోవడంతో ఇలా అసంపూర్తి పనుల వల్ల ప్రజాధనం నష్టం వస్తోంది. కనీసం 50 శాతం పనులు పూర్తికావడం లేదు. 2016-17 ఆర్థికంలో 1,87,336 పనులు ప్రతిపాదించగా 1,36,997 పనులు పూర్తయ్యాయి.

● ఏటా బడ్జెట్‌కు గ్రామసభ నిర్వహణకు రూ.2 వేలు కేటాయిస్తారు. ఈ మొత్తాలను సర్పంచులకు చెల్లించకుండా అధికారులే స్వాహా చేసినట్లు ఆరోపణలున్నాయి.● పరిపాలన పరంగా నిర్వహించాల్సిన ఖర్చులను క్షేత్రస్థాయికి నేరుగా ఇవ్వకుండా జిల్లాస్థాయిలో నియంత్రించే విధంగా వ్యవహరించిన పరిస్థితి జిల్లాలో ఉంది.

● సగటు వేతనంలో అట్టడుగు జిల్లాగా పేరుపొందింది. పెంచే దిశగా చర్యలు కొరవడుతున్నాయి. రోజుకు రూ.194 నిర్దేశించినా అమలుకావడం లేదు. పనిగంటలు తక్కువన్న నెపంతోనే అధికారులు తప్పించుకుంటున్నారు.

● పనుల వద్ద అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. ఎండల్లో కూలీలు పనులు చేస్తున్నారు. జిల్లాలో ఎండలతో కూలీలు పనుల వద్దే మృత్యువాత పడుతున్న సందర్భాలు చోటుచేసుకున్నాయి. 2007-08 నుంచి ఇప్పటివరకు 89 మంది మృత్యువాత పడ్డారు.

● ఉపాధిపనుల వద్ద సమాచార బోర్డులు పెట్టాలని సూచిస్తున్నా కానరావడం లేదు. గతంలో కొంత వరకు అమలుచేశారు. తరువాత వీటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. బొబ్బిలి పారిశ్రామికవాడలో ఉపాధిమొక్కలపై బోర్డుల రూపంలో సూచించిన సమాచారం అస్పష్టంగా చూపించడాన్ని 'ఈనాడు' వెలుగులోకి తీసుకొచ్చింది.

● చేపడుతున్న పనుల్లో లోపాలు వెలుగుచూస్తున్నాయి. ఏడాది కాలంలో చూస్తే పంట కుంటల్లో తవ్విన కుంటలనే పూడ్చేసిన ఘటన బొబ్బిలి మండలంలో సామాజిక తనిఖీలోబయటపడింది. మొక్కల సంరక్షణకు బిల్లులు ఆరు నెలలుగా చెల్లించకపోవడం, క్షేత్రస్థాయిలో మొక్కలు కనిపించని పరిస్థితి ఉంది. మొక్కలొకచోట, బిల్లులొకచోట ఉన్నట్లు కొత్తవలస మండలంలో సామాజిక తనిఖీలో వెలుగు చూసింది. రామభద్రపురం నీరు చెట్టు పనుల్లో అవినీతి పథకానికి ఎంతో చెడ్డపేరు తెచ్చింది.

● క్షేత్రస్థాయిలో జవాబుదారీతనం లోపించింది. ఎమ్పీడీఓలకు బాధ్యతలు అప్పగించినా జిల్లాలో 34 మండలాలకు ఆరు మండలాల్లో కొరత ఉంది.

ఏడీగా చేసింది 17 రోజులే!

(మొదటి పేజీ తరువాయి) మండలాలున్న విశాఖ డివిజన్‌పైనే దృష్టి కేంద్రీకరించినట్టు చెబుతున్నారు. 2005 డిసెంబరులో నాటి సర్వేశాఖ సహాయ సంచాలకుడు కె.వెంకటేశ్వర్లరావుకు బదిలీ అయింది. సహాయ సంచాలకుని హోదాలో ఉన్న అధికారిని మాత్రమే ఏడీగా నియమించాల్సి ఉంది. అప్పట్లో విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి అండదండలతో సర్వేశాఖ సంచాలకునిపై ఒత్తిడి తెచ్చి విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి సహాయ సంచాలకునిగా గణేశ్వరరావు నియామకపత్రం తెచ్చుకున్నారు. 2005 డిసెంబరు 10న ఆయన ఇన్‌ఛార్జి ఏడీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటికే పలు ఆరోపణలు ఉండడం, కీలకమైన విశాఖ జిల్లా బాధ్యతలను ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారికి అప్పగించడమేమిటంటూ పెద్దఎత్తున ఆరోపణలు రావటంతో 17 రోజులకే ప్రభుత్వం తప్పించింది. 2005 డిసెంబరు 26న సర్వేశాఖ ఏడీగా వెంకటేశ్వరరావును నియమించింది.

ఆ తరువాత గణేశ్వరరావు సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్‌గా 2009 వరకు బాధ్యతలు నిర్వహించారు.

ఆ తరువాత ఆయనకు విజయనగరం జిల్లాకు బదిలీ అయింది. అక్కడ్నుంచి ఇక్కడికి వచ్చేందుకు ప్రయత్నించినా సఫలం కాలేకపోయారు. అయినా విశాఖలోనే మకాం వేసి కార్యకలాపాలు సాగించారు. గ్రామీణ మండల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బందితో పరిచయాలు పెంచుకొని పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతర్రతా సామగ్రిని సొంతం చేసుకొని చక్రం తిప్పారు. మండలాలు, సర్వే సంఖ్యల వారీగా ప్రభుత్వ భూముల వివరాలను గతంలో పని చేసినపుడే సంగ్రహించి తన వద్ద ఉంచుకున్న ఆయన ఆ తరువాత వాటిని ఉపయోగించి కథ నడిపించారు. సర్వేశాఖలో డిప్యూటీ సర్వేయర్‌గా విధుల్లో చేరిన గణేశ్వరరావు త్వరలో సహాయ సంచాలకునిగా పదోన్నతి పొందనున్న తరుణంలో అక్రమాలు వెలుగులోకొచ్చాయి.

సర్వేశాఖలో కలవరం

గణేశ్వరరావు అరెస్టుతో సర్వేశాఖలో తీవ్ర కలకలం రేగుతోంది. ఆయన కలెక్టరేట్ నుంచే చక్రం తిప్పాడని పోలీసు విచారణలో వెల్లడైంది. వాస్తవానికి ద్వారకానగర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసుకున్న గణేశ్వరరావుకు పలువురు సర్వేయర్లతో సత్సంబంధాలున్నాయి. వారితో పాటు తహసిల్దార్లు, కొంతమంది రెవెన్యూ ఉద్యోగులను మచ్చిక చేసుకొని తన వ్యూహం అమలు చేశాడు. ఇవన్నీ ఒక్కొక్కటిగా పోలీసు విచారణలో బహిర్గతమవుతున్నాయి. నాడు గణేశ్వరరావుతో అంటకాగిన వారిపైనా సిట్ ఆరా తీస్తోంది. ఆయనకు ఎవరెవరు ఏ స్థాయిలో సహకారం అందించారో పరిశోధిస్తోంది. భూ దస్త్రాల తారుమారు, మాయం తదితర వ్యవహారాలను ఒక్క రెవెన్యూ ఉద్యోగులే చేయలేరు. సర్వేయర్ల, మైన్మెన్ల సహకారం ఉండాలి. సర్వేయర్లలో కొన్ని పలుకుబడి ఉన్న వారంతా నగరానికి ఆనుకొని ఉన్న కీలక మండలాల్లోనే తిష్ఠ వేశారు. కొంతమంది మైన్మెన్లు ఏళ్ల తరబడి కీలక మండలాల్లోనే పనిచేస్తున్నా వారికి బదిలీలు లేవు. ఇలాంటివారంతా ప్రభుత్వ భూములపై పట్టు సాధించి అవసరమైన సమయాల్లో అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారు.

అక్టోబరు 2 నుంచి ఆర్మీ ఎంపికలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: విజయనగరంలో అక్టోబరు 2 నుంచి 17 వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంయుక్త కలెక్టరు శ్రీకేశ్‌బి లఠ్కర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జరిగిన కార్యక్రమంలో రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రాజీవ్‌క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ ఎంపికలకు ఈ నెల 22 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుందని ఆయన చెప్పారు. అభ్యర్థులు పూర్తి సమాచారం పొందేందుకు 0891-2754680 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ -2 నాగేశ్వరరావు, ఆర్మీరిక్రూట్‌మెంట్ సంచాలకులు కల్నల్ శశాంక్‌వర్మ, సెట్విజ్ సీఈఓ సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం జాతీయరహదారి పక్కన ఉన్న షెడ్‌లో బుధవారం ఒక మృతదేహం పడి ఉంది. అది రాము(40)గా పోలీసులు గుర్తించారు. ఇటీవలే పనికోసం వచ్చి తన భార్య లక్ష్మీతో రామభద్రపురం శ్రీరామ్‌నగర్ కాలనీలోని ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. వచ్చిన కొద్ది రోజులకే అతను మృతి చెందడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రమాదవశాత్తు గుర్తుతెలియని వాహనం ఢీకొందా లేదా ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అతని భార్య కొంతకాలంగా భర్తతో గొడవపడి తమ బంధువుల ఇంటికి వెళ్లిపోయినట్లు పోలీసులు చెబుతున్నారు. మృతుని స్వగ్రామం తెలియడం లేదని బాడంగి ఆసుపత్రిలో ఉంచామని అతని భార్య, బంధువుల కోసం వెతుకుతున్నట్లు పోలీసులు తెలిపారు. సాలూరు సీఐ సంజీవిరావు, ఎస్ఐ డీడీ నాయుడులు మృతదేహాన్ని పరిశీలించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పోలీసులు పరిశీలించారు. రాము ప్రధాన రహదారి వద్ద అర్ధరాత్రివేళ బలవంతంగా కొన్ని వాహనాలను ఆపి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని పోలీసులు తెలిపారు. ఆక్రమంలోనే గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతిచెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. తర్వాత ఎవరో మృతదేహాన్ని రోడ్డుపక్కన షెడ్‌లో వేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డీడీ నాయుడు తెలిపారు.



రాము మృతదేహం

దీపాలు వెనుక పాపాలు

(మొదటిపేజీ తరువాయి) కొనుగోలు చేస్తుండగా, మైనర్ పంచాయతీలు తమకు నచ్చినట్లుగా కొనుగోలు చేస్తున్నాయి. కొనుగోలుపై స్పష్టమైన విధానం అంటూ లేకుండా పోయింది. ఎస్.కోట, సీతానగరం, ఎల్.కోట వంటి పంచాయతీలు ఆథరైజ్డు డీలరు వద్ద కొనుగోలు చేస్తుండగా కొత్తవలస, చీపురుపల్లి, జామి, పంచాయతీలు టెండర్లు పిలిచి కొనుగోలు చేస్తున్నాయి.

గ.చి.ధర కన్నా అధికం

విద్యుత్తు సామగ్రి కొనుగోలులో గ.చి. ధరను ప్రాతిపదికగా తీసుకోరు. దీనికన్నా 20 నుంచి 30 శాతం తగ్గించి విక్రయిస్తారు. కనీసంగా చూసినా 15 శాతం కన్నా తక్కువకు విక్రయిస్తారు. వినియోగదారులు కూడా అదే లెక్కన కొనుగోలు చేస్తారు. పంచాయతీలు దీనికన్నా అధిక ధరకు దీపాలు కొనుగోలు చేస్తుండడం విశేషం. ఉదాహరణకు 65 వాట్స్ సీఎఫ్ఎల్ దీపం గ.చి.ధర రూ.650 అని ముద్రించి ఉండగా ప్రస్తుతం పంచాయతీలు ఈ దీపాన్ని రూ.850కి కొనుగోలు చేస్తున్నాయి. అంటే రూ.200 అదనంగా చెల్లించడం విశేషం. అదే 400 వాట్స్ ఎం.హెచ్. దీపంపై గ.చి.ధర రూ.930గా చూపిస్తుండగా పంచాయతీలు మాత్రం రూ.1400 చెల్లిస్తున్నాయి.

ఓ ప్రముఖ కంపెనీ ధరలు ఇలా

ప్రస్తుతం పంచాయతీలకు సరఫరా చేస్తున్న కంపెనీ దీపాల కన్నా మరింత నాణ్యత ఉన్న ఓ ప్రముఖ కంపెనీ ధరలు పరిశీలిస్తే... 65 వాట్స్ సీఎఫ్ఎల్ బల్బు గ.చి.ధర రూ.800 ఉండగా వాటిని దుకాణదారులు రూ.600 నుంచి రూ.630 లోపు విక్రయిస్తున్నారు. అదే 45 వాట్స్ సీఎఫ్ఎల్ బల్బు గ.చి.ధర రూ.610 ఉండగా మార్కెట్‌లో అది రూ.460 నుంచి రూ.480 మధ్యలో విక్రయిస్తున్నారు.

గత నాలుగేళ్లలో..

● జిల్లాలో అతిపెద్ద మేజరు పంచాయతీ ఎస్.కోటలో విద్యుత్తు దీపాలు, సామగ్రికి వెచ్చించిన మొత్తం చూస్తే 2013-14లో రూ.5,89,270, 2014-15లో రూ.14,36,179, 2015-16లో రూ.5,00,000, 2016-17లో రూ.7,29,847 వెరసి నాలుగేళ్లలో రూ.32,55,296 వెచ్చించారు. ఈ పంచాయతీలో విజయనగరంలో ఆథరైజ్డు డీలరు వద్ద వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. టెండర్లు లేకుండా నేరుగా గ.చి. ధరకే కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ● చీపురుపల్లి మేజరు పంచాయతీలో 2014-15లో రూ.6,15,625, 2015-16లో రూ.5,49,060, 2016-17లో రూ.6,51,330 చొప్పున విద్యుత్తు దీపాలు, సామగ్రిపై వెచ్చించారు. ఇక్కడ టెండరు వేసి కొనుగోలు చేస్తున్నారు. ● కొత్తవలస మేజరు పంచాయతీలో ఏడాదికి సరాసరి రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు విద్యుత్తు దీపాలు, సామగ్రికి వినియోగిస్తున్నారు. ఈ పంచాయతీలో 18 శివారు గ్రామాలున్నాయి. ఇందులో 1972 వీధి దీపాలున్నాయి. ● ధర్మవరం మేజరు పంచాయతీలో వీధి దీపాలకు, సామగ్రికి 2014-15లో రూ.1,46,690, 2015-16లో రూ.1,44,960, 2016-17లో రూ.2,87,000 వెరసి మూడేళ్లలో రూ.5,79,040 వెచ్చించారు. ఇక్కడ టెండరు లేకుండా నేరుగా వేర్వేరు చోట్ల కొనుగోలు చేస్తున్నారు. ● జామి మేజరు పంచాయతీలో ఏటా వీధి దీపాలు, సామగ్రికి రూ.2 నుంచి 2.50 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. టెండరు ద్వారా దీపాలు, వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. ● రామభద్రపురం మేజరు పంచాయతీలో ఏడాదికి రూ.6 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. ఇక్కడ కూడా గ.చి. ధరకే వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. ● పెదబొగిల మేజరు పంచాయతీలో ఏడాదికి రూ.1.50 లక్షల వరకు దీపాలు, సామగ్రి కింద వెచ్చిస్తున్నారు. ఆథరైజ్డు డీలరు నుంచి పాత టెండరు ధరలను బట్టి కొనుగోలు చేస్తున్నారు. ● కురుపాం మేజరు పంచాయతీలో ఏడాదికి రూ.3 లక్షల వరకు వెచ్చిస్తున్నారు. టెండరు ద్వారా కొనుగోలు చేస్తున్నారు.

పంచాయతీలు కొనుగోలు చేస్తున్న ధరలకు, వాస్తవ ధరలకు భారీ వ్యత్యాసం ఉంది.

వస్తువు	పంచాయతీ చెల్లిస్తున్నది (రూ.లలో)	బహిరంగ మార్కెట్లో	వ్యత్యాసం
40 వాట్స్ చోక్	198	110	88
1-18 తీగల కట్ట(80 మీ.)	950	710	240
సిల్కుతీగ(80 మీ.)	650	440	210
7-20 తీగ(80 మీ.)	1450	1250	200
100 ఆంప్స్ కటౌట్	850	550	300
200 ఆంప్స్ కటౌట్	1050	750	300
65 వాట్స్ సీఎఫ్ఎల్ బల్బు	850	650	200
45 వాట్స్ సీఎఫ్ఎల్ బల్బు	650	420	230

అమలుకాని వారంటీ: మనం మార్కెట్లో ఏరకం విద్యుత్తు దీపం కొనుగోలు చేసినా దీపానికి, చోక్‌కు ఏడాది కాలం వారంటీ ఇస్తారు. ఈ గడువులో అవి పోతే వాటి స్థానంలో కొత్తవి ఇస్తారు. కాని పంచాయతీల్లో అధిక ధర పెట్టి కొనుగోలు చేసినా ఆరు నెలలే వారంటీ ఇస్తున్నారు. ఏ పంచాయతీ కూడా వారంటీ సమయంలో దీపాలు కాలిపోతే తిరిగి దుకాణంలో ఇచ్చి తీసుకున్న దాఖలాలు లేవని దుకాణదారులే అంటున్నారు. ఒకేసారి కొని నిల్వ ఉంచుతారు. వారంటీ సమయం దాటిపోయాక గాని, లేకపోతే ఈ గడువు దగ్గరలో గాని వాడరు. ఇపోతే మళ్లీ కొత్తవి వేయడం తప్ప వారంటీని వినియోగించుకునే పరిస్థితి లేదు. దీనివల్ల అదనపు నిధులు ఖర్చవుతున్నాయి. దాదాపు జిల్లాలో అన్ని పంచాయతీల్లో ఇదే పద్ధతి అమలవుతుంది.

"విద్యుత్తు దీపాలు, సామగ్రి కొనుగోలుకు జిల్లా స్థాయిలో ఈ ఏడాది టెండర్లు పిలుస్తాం. చాలాకాలం నుంచి టెండర్లు పిలవడం ఆగిపోయింది. కొన్నిచోట్ల పాత ధరలకు కొనుగోలు చేస్తున్నారు. గ.చి. ధరకన్నా అధికంగా చెల్లించకూడదు. దీన్ని పరిశీలిస్తాం."

– వి.సత్యనారాయణ, డీపీఓ, విజయనగరం

ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: 2017-18 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు గడువు పెంచినట్లు ఆర్ఐఓ ఎ.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 నుంచి 31వ తేదీవరకు సంబంధిత ప్రధానాచార్యులు ప్రవేశాలు చేపట్టాలని కోరారు.

హాజరు మినహాయింపునకు అవకాశం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: 2018 మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు ఆర్ట్స్‌గ్రూపుతో ప్రైవేటుగా రాసుకునే అభ్యర్థులకు హాజరు మినహాయింపు కల్పించినట్లు ఇంటర్మీడియట్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారిణి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.1000 డీడీని ది కార్యదర్శి, ఏ.పి. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషను, విజయవాడ పేరుతో చెల్లుబాటయ్యే విధంగా ఆంధ్రాబ్యాంకులో తీయాలని పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు ధ్రువపత్రాలను ఈ నెల 31వ తేదీ లోగా విజయవాడకు రిజిస్టరు పోస్టులో పంపించాలన్నారు. దరఖాస్తు ఫారాలను బోర్డు వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

అన్ని స్టేషన్లకు శ్వాస విశ్లేషణులు: ఎస్పీ

గజపతినగరం, న్యూస్‌టుడే: సమాజంలో జరిగే అక్రమాలు, అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలు 100కు ఫోను చేస్తే వెంటనే పోలీసుల జవాబుదారీతనం లభిస్తుందని, జిల్లా ప్రజలు 100కు ఫోనుచేసి అక్రమాలు అరికట్టేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ జి.పాలరాజు అన్నారు. బుధవారం గజపతినగరం పోలీసుస్టేషన్ పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్యపై ఫోను చేసిన 15 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకుంటారని, 45 నిమిషాల్లో తిరిగి సమాచారం ఇచ్చిన వ్యక్తికి చర్యలు తెలియజేస్తారని అన్నారు. జిల్లాలో ప్రతి పోలీసుస్టేషన్‌కు శ్వాస విశ్లేషణులు (బ్రీత్ ఎనలైజర్లు) అందజేస్తున్నామని, ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడేందుకు మరో నాలుగు వాహనాలను హైవే గస్తీకి కొత్తగా తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రాణాలు కాపాడేందుకు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని అన్నారు. అవసరమైన సామగ్రి ఏర్పాటు, రక్తదాతల వివరాలు, దగ్గరగా ఉండే ఆసుపత్రుల వివరాలు వాహనాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. ఇసుక రవాణా జిల్లాలో ట్రాక్టర్లతో ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు అనుమతి పొందిన రేవుల నుంచి మాత్రమే చేయాలని అన్నారు. రాత్రి సమయాల్లో ఇసుక తరలిస్తే జరిమానా, కేసులు తప్పవని అన్నారు. బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత, గజపతినగరం సీఐ ఏవీ లీలారావు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం మండలం కేదారిపురంకు చెందిన కిల్లక వెంకటరావుకి ప్రతి నెల 35 కిలోల బియ్యం రేషన్ దుకాణంలో ఇస్తున్నారు. అయితే గ్రామంలో సాంకేతిక సమస్య కారణంగా ఈ-పాస్ పరికరం సక్రమంగా పని చేయడంలేదు. వేలి ముద్ర వేయడానికి 18 కిలోమీటర్ల దూరంలోని గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రానికి, డుమ్మంగి కూడలికి వెళ్లాల్సిన పరిస్థితి. రూ.35ల బియ్యానికి ఒకరోజు పని మానుకొని సుమారు రూ.100 ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆ రోజు పనికి వెళ్లనందుకు మరో రూ.100 నుంచి రూ.150 నష్టపోవాల్సిందే. సరే ఆ రోజు పని పూర్తవుతుందా అంటే అనుమానమే. అక్కడా సంకేతాలు అందకపోయినా.. సాంకేతిక సమస్యలు తలెత్తినా మరోసటి రోజు రావాల్సిందే.. ఇది ఒక్క వెంకటరావు సమస్య కాదు.. ఏజెన్సీలోని వేలాది మంది గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్య.

నిత్యావసర సరకులకు ప్రతి నెలా పాట్లే..

వెంటాడుతున్న సమస్యలు

మొరాయిస్తున్న ఈ-పాస్ పరికరాలు



వీరంతా గుమ్మలక్ష్మీపురం మండలం మండ గ్రామస్థులు. ఊరిలో సంకేతాలు అందక ఈ-పాస్ యంత్రాలు పని చేయడం లేదు. వేలిముద్రలు వేయడానికి కురుపాం మండలం రస్తాకుంటుబాయికి ఇలా నడుచుకుంటూ వెళ్తున్నారు. ఇప్పుడు వెళ్తున్నారు కదా పని అయిపోయినట్టే అనుకుంటే పొరపాటే. ఎందుకంటే అక్కడ కూడా సంకేతాలు ఉండాలి కదా.. ఇలా మూడు, నాలుగుసార్లు తిరిగితే కానీ సరకులు అందవు మరి వీరికి.

అయితే కొండెక్కాలి.. లేదంటే మేడెక్కాలి

సరకుల పంపిణీలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి.. లబ్ధిదారులకు సక్రమంగా నిత్యావసరాలు అందాలి.. ఇదే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇది మంచిదే అయినా ఏజెన్సీలో మాత్రం కొత్త చిక్కులను తెచ్చి పెట్టింది. లబ్ధిదారులు సరకులు పొందడానికి నరకం అనుభవించాల్సిన పరిస్థితి. వేలి ముద్రలు వేయడానికి కిలో మీటర్ల దూరం నడక.. కొండలు, మేడలపైకి ఎక్కడం.. ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు మూడు ముక్కల్లో చెప్పాలంటే కష్టాలు ఇవి.

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

జిల్లాలోని పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ మండలాల్లో సాంకేతిక సమస్య వెంటాడుతోంది. దీంతో ఈ-పాస్ పరికరాలు సక్రమంగా పనిచేయడం లేదు. ముఖ్యంగా చాలా గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో లేవు. ఉన్నచోట సంకేతాలు అందని పరిస్థితి. ప్రతీ నెలా సరకుల పంపిణీకి సమస్యలు ఉత్పన్నమవుతుండడంతో సేవలు మెరుగుపర్చాలని పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖను కోరినా ఫలితం లేదు. నిర్ణీత గడువులోగా పంపిణీ పూర్తి చేయాలని అధికారుల ఒత్తిడి ఒక వైపు.. సమస్యలు మరొకవైపు సేల్స్‌మేన్‌లు, డీలర్లకు తలనొప్పిగా మారాయి.

ఐటీడీఏ పరిధిలో వివరాలు

జిల్లాలో మొత్తం దుకాణాలు **1,348**

లబ్ధిదారులు: **6,77,461**

ఐటీడీఏ పరిధిలో: **239**

లబ్ధిదారులు: **1,27,452**

ఈ నెల ఇప్పటివరకు సరకులు పొందిన వారు: **1,14,925**

ముద్ర మండల కేంద్రంలో.. సరకులు డిపోలో..

ప్రభుత్వం కిలో బియ్యం రూపాయికే అందిస్తున్నా అది ఇంటికి చేరే సరికి రూ.5లు ఖర్చవుతోంది. గుమ్మలక్ష్మీపురం మండలంలో కేవలం ఒక్క బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ మాత్రమే ఉంది. మారుమూల ప్రాంతాల్లో ఇది కూడా పని చేయదు. కేదారిపురం, డుమ్మంగి, రెల్ల, మండ, లక్కగూడ తదితర డిపోల పరిధిలోని లబ్ధిదారులు మండలకేంద్రానికి వచ్చి ముద్ర వేసుకుని, ఆయా డిపోలకు వెళ్లి సరకులు తీసుకోవల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో మండలకేంద్రంలోనూ ముద్రలు పడకపోవడంతో రెండు, మూడు సార్లు తిరగాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఓవైపు పనులు మానుకుని, కాలినడకన వస్తున్న లబ్ధిదారులు ఒక్కోసారి ఉదయం నుంచి సాయంత్రం వరకు పస్తులుండాల్సి వస్తుంది. మరి కొన్ని ప్రాంతాల్లో మేడలపైన, కొండలపైన, సెల్‌టవర్ల కింద ముద్రలు వేస్తున్నారు.

ఇది పరిస్థితి

- **కురుపాం** మండలంలో మొత్తం 13 రేషన్ దుకాణాలు ఉండగా.. ఇందులో నీలకంఠాపురం, గొటివాడ డిపోల్లో ఈ-పాస్ విధానం సక్రమంగా పని చేయడం లేదు. నీలకంఠాపురం డిపోలో ముద్రలు పడకపోవడంతో సంక్రాంతి సరకులు సైతం అందలేదు. గొటివాడ నుంచి కొన్ని సందర్భాల్లో కురుపాం మండల కేంద్రానికి వెళ్లి ముద్రలు వేస్తున్నారు.
- **గుమ్మలక్ష్మీపురం** మండలంలో మొత్తం 9 ఈ-పాస్ డిపోలు ఉన్నాయి. కేదారిపురం, డుమ్మంగి, రెల్ల, లక్కగూడ డిపోల పరిధిలోని లబ్ధిదారులు ముద్రలు వేసేందుకు మండలకేంద్రానికి వస్తున్నారు. మండ డిపో నుంచి కురుపాం మండలం కుంటుబాయి వెళుతున్నారు. మండలకేంద్రంలో కూడా సిగ్నల్ సక్రమంగా పని చేయకపోవడంతో రోజంతా పడిగాపులు తప్పడం లేదు.
- **పాచిపెంట** మండలంలో మొత్తం 22 దుకాణాలు ఉండగా.. వీటిలో పద్మాపురం, వేటగానివలస, పూడి, కొత్తవలస డిపోల పరిధిలోని లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- **పార్వతీపురం** మండలంలోని డోకిశీల, గోచెక్క, ములగ, డీకే పట్నం తదితర డిపోల పరిధిలో సంకేతాలు సక్రమంగా అందకపోవడంతో ప్రతి నెల ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- **సాలూరు** జీసీసీ బ్రాంచి పరిధిలో మొత్తం 25 డిపోలు ఉండగా..వీటిలో సాలూరు మండలంలో సారిక, దండిగాం, దళాయివలస, కురికుట్టి, పెద్దవలస, దిగువమెండంగి డిపోలకు ఈ-పాస్ పరికరాలు అందజేసినప్పటికీ సాంకేతిక సమస్యలు కారణంగా పాత విధానంలోనే సరకులు అందిస్తున్నారు. మైదాన ప్రాంతాల్లోనూ సంకేతాల సమస్య వెంటాడుతుంది.
- **మక్కువ** మండలంలోని నంద, పెద్దగయశాలలకు ఈ-పాస్ పరికరాలు అందజేసినప్పటికీ ప్రయోజనం లేదు.
- **జియ్యమ్మవలస** మండలంలోని రామభద్రపురం, వనజ, చినమేరంగి, అల్లువాడ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్య కారణంగా సరకులు పంపిణీ సకాలంలో జరగడంలేదు. దీంతో లబ్ధిదారులు రోజంతా పడిగాపులు కాయల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ-పాస్ పరికరాలు కూడా తరచూ మొరాయిస్తున్నాయి.
- **కొమరాడ** మండలంలో మొత్తం 36 డిపోలు ఉండగా.. 26 డిపోల్లో ఈ-పాస్ పరికరాలు ఏర్పాటుచేశారు. వర్షం పడే సమయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



న్యూస్‌టుడే పరిశీలన

గుమ్మలక్ష్మీపురం మండలం పుట్టజమ్ములో సిగ్నల్ సమస్య వెంటాడుతుండడంతో ముద్రవేసేందుకు మేడపైకెక్కి ఇదిగో ఇలా పాట్లు పడుతున్నారు

సేవల మెరుగుకు చర్యలు: ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ మండలాల్లో నెట్‌వర్క్ సక్రమంగా లేక కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. సిగ్నల్ సమస్యలతో ఇబ్బందులు ఉన్న డిపోల వివరాలు సేకరించాలని పౌరసరఫరాల డీటీలకు సూచించాం. సేవలు మెరుగుపర్చేందుకు 3జీ సిమ్‌లు అందించే ఆలోచన చేస్తున్నాం.

- ఆర్.సత్యనారాయణరాజు, డీఎస్వో, విజయనగరం

వీరిని చూడండి.. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలోని కేదారిపురం గ్రామస్థులు వీరు. గ్రామంలో రేషన్ డిపో ఉన్నా సాంకేతిక సమస్యల కారణంగా వేలి ముద్రలు పడడం లేదు. ఇలా మండల కేంద్రానికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షించారు. ప్రతీ నెలా ఇదే పరిస్థితి.



ఆగస్టు నెలలో ఇప్పటివరకు అయిన పంపిణీ వివరాలు

మండలం	డిపోలు	మొత్తం కార్డులు	పంపిణీ చేసినవి
గుమ్మలక్ష్మీపురం	09	4,445	3,935
కురుపాం	13	7,942	7,069
సాలూరు	49	27,922	24,961
పాచిపెంట	22	14,023	12,634
కొమరాడ	26	12,050	10,949
మక్కువ	26	15,906	14,193
జియ్యమ్మవలస	30	15,943	14,287
పార్వతీపురం	64	29,226	26,897

యాదవుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు మంగళవారం స్థానిక తితిదే కల్యాణమండపంలో ఘనంగా జరిగాయి. ముందుగా జిల్లా అధ్యక్షుడు మన్యాల కృష్ణయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముచ్చు రామలింగస్వామి, సంఘం నాయకులు శ్రీకృష్ణుడికి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వారం రోజులు పాటు శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది పలు సేవా కార్యక్రమాలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని ప్రకటించారు. ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన యాదవులను ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిభ గల యాదవ విద్యార్థులకు వారు ఉపకారవేతనాలు అందించారు.



వేడుకల్లో పాల్గొన్న యాదవ సంఘం సభ్యులు

వర్షాకాలానికి ముందే విదేశీ అతిథుల ఆగమనం.. నెలల పాటు అక్కడే విడిది. అంతటా సందడి. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న విహంగాలు ఎన్నాళ్లు ఇక్కడ ఉంటాయన్నది చిన్న పిల్లాడు సైతం ఠక్కున చెబుతారు. అలా వలస పక్షులతో వారికి విడదీయరాని అనుబంధం. సీతానగరం మండలం చెల్లంనాయుడువలస గ్రామస్థులు వాటిని అతిథులుగానే చూసుకుంటారు.

విదేశీ అతిథులే వారి నేస్తాలు

- ఆర్నెల్లు వలస పక్షుల సందడి..
- చెల్లంనాయుడు వలసలో విడిది



న్యూస్‌టుడే, చెల్లంనాయుడువలస(సీతానగరం)

సైబీరియా పక్షుల వెంటే రుతుపవనాలు వస్తాయనే చెల్లంనాయుడువలస వాసుల నమ్మకం. ఆగ్నేయ సమీపాన సువర్ణముఖి నది ఒడ్డున చింతచెట్లపై వలస పక్షులు విడిది చేస్తాయి. జోరు వానలకు సైతం చెక్కుచెదరని వాటిపైనే బస చేస్తాయి. నదిలో, పరిసర ప్రాంతాల్లో ఆహారాన్ని సేకరించుకుంటాయి. చెట్ల కొమ్మలపై కట్టెపుల్లలతో గూళ్లను కట్టుకుంటాయి. గుడ్లను పొదిగి పిల్లలకు రెక్కలొచ్చి ఎగిరే వరకు ఇక్కడే సేదతీరుతాయి. కార్తీకమాసం చివరి వారంలో పిల్లలతో కలిసి తిరుగు పయనమవుతాయి.

ఆత్మీయులకంటే ఎక్కువ..: ఈ గ్రామంలో కట్టుబాట్లు కాస్త కఠినంగా ఉంటాయి. దశాబ్దాలుగా వలస పక్షులు ఏటా గ్రామానికి వస్తుండటంతో పూర్వీకుల నుంచి వాటిని అతిథులుగానే చూసుకుంటున్నారు. గ్రామస్థులెవరూ హాని చేయరు. ఆగంతకులు వాటికి హాని తలపెడితే గ్రామస్థాయిలో కఠిన శిక్ష విధించిన సందర్భాలున్నాయి. వర్షాలను వెంట తెచ్చి, సంవృద్ధిగా పంటలు పండేందుకు సహకరించి, కార్తీక మాసం ముగిశాక గ్రామాన్ని విడిచి పెడతాయనేది గ్రామస్థుల విశ్వాసం మరి.

పర్యాటక గుర్తింపుపై ఆశలు

తరాలు మారుతున్న కొద్దీ గ్రామస్థుల ఆలోచనలు మారుతున్నాయి. జిల్లాలో ఎక్కడా లేనటువంటి ఆహ్లాదకర వాతావరణం, నదీ తీరం ఉన్నందున విదేశీ వలస విహంగాలు బస చేసే ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నది వారి ఆకాంక్ష. విహార కేంద్రంగా గుర్తిస్తే కార్తీకమాసంలో అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చేందుకు వీలుంటుందనేది వారి ఆశ. ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎన్నో ఏళ్లుగా అధికారులకు విన్నవిస్తున్నారు. జిల్లా పర్యాటక పటంలో చెల్లంనాయుడువలసకు చోటు కల్పిస్తే చాలని, శ్రీకాకుళం జిల్లా తేలినీలాపురం తరహా గుర్తింపు లభిస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

మరో ఏడాదిన్నర కాలంలో కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించి ఎన్నికలు రానున్నాయి. ఈలోగా అన్ని శాఖల్లో ఖాళీలను భర్తీ చేసి యువత మనసు దోచుకోవాలని ప్రభుత్వాలు ఆదిశగా ప్రయత్నాలు సాగిస్తున్నాయి. రానున్న ఏడాది కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల ప్రకటనలు జారీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన యువత వాటిని అందిపుచ్చుకోవడానికి ఇప్పటి నుంచే శ్రమిస్తోంది.. ఇందుకు గ్రామాల నుంచి పట్టణ బాట పడుతోంది.. పోటీ పరీక్షల తయారీకి ప్రత్యేక శిక్షణ పొందుతోంది. డిగ్రీ పట్టాలు పొందిన నిరుద్యోగులంతా పట్టణాల్లో కోచింగు కేంద్రాల్లో చేరుతున్నారు. అక్కడే బస చేసి పట్టుదలతో సాధన చేస్తున్నారు. ప్రభుత్వ కొలువులు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

● గరివిడికి చెందిన వి.మధుసూధనరావు ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేశాడు. సమయం వృథా చేయకుండా వెంటనే బ్యాంకు పీవో, క్లర్క్, ఎస్‌ఎస్‌సీ, రైల్వే కొలువుల కోసం విజయవాడకు శిక్షణ నిమిత్తం వెళ్లాడు.

● మెరకముడిదాం మండలం బాడాం గ్రామానికి చెందిన విసినిగిరి సతీష్ డిగ్రీ పూర్తి ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ప్రత్యేక తర్ఫీదు కోసం కాకినాడ వెళ్లాడు. పేద కుటుంబమైనా మంచి భవిష్యత్తు ఉంటుందని గ్రామాన్ని విడిచి వెళ్లి కఠోర సాధన చేస్తున్నాడు.

● చీపురుపల్లికి చెందిన మరడాన సీతారాం నాయుడు డిగ్రీ పూర్తి చేసి ఎస్.ఐ. ఉద్యోగం సాధించేందుకు ఇప్పటి నుంచే విశాఖపట్నంలో ఓ శిక్షణా కేంద్రంలో చేరి శ్రమిస్తున్నాడు. ఒకవైపు రాత పరీక్ష, మరోవైపు శారీరక దారుఢ్య పరీక్షకు సిద్ధమవుతున్నాడు.



ఉద్యోగాల సాధనకు.. జిల్లా యువత సన్నద్ధత

ఆబ్కారీ పోలీసులు: 15,069
వీఆర్వో, వీఆర్వేలు: 32,900

గ్రూపు-2	23వేలు
ఏపీ కానిస్టేబుళ్లు	6వేలు
ఏపీ ఎస్‌ఐలు	4,500
రైల్వే	24వేలు
బ్యాంకింగ్	31వేలు
ఎస్‌ఎస్‌సీ	33వేలు



చీపురుపల్లి ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో శారీరక దృఢత్వ శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

అవకాశాలు అందిపుచ్చుకోవాలని..

- ❖ పోటీ పరీక్షలకు ముందస్తుగా తయారీ
- ❖ ప్రత్యేక శిక్షణకు యువత పట్టణ బాట

న్యూస్‌టుడే, చీపురుపల్లి

సర్కారు కొలువు అంటే అంత ఆషామాషీ కాదు. మంచి జీతం శ్రేణి, జీవితంలో నిశ్చింత. కుటుంబానికి భరోసా. అన్ని సౌకర్యాలు ఉంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే కొన్నింటిని త్యాగం చేయాల్సిందే. ప్రస్తుత యువత అదే చేస్తోంది. ఉన్నతంగా ఎదగాలన్న ఆలోచనదో ముందుకు సాగుతోంది. గతంలో ఏదైనా ఉద్యోగ ప్రకటన వచ్చిన తరువాత తగిన శిక్షణ పొందేవారు. ఇప్పుడు కాలం మారింది. ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు విపరీతమైన పోటీ పెరిగింది. త్వరలో ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రభుత్వాలు, సంస్థలు ప్రకటనలు చేసే సరికే నిరుద్యోగులు సన్నాహాల్లో పడిపోతున్నారు. జిల్లాలోనూ పోటీ పరీక్షలకు ముందస్తు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే గ్రామీణ బ్యాంకులు, నేవీ, ఎయిర్‌ఫోర్సు, ఎస్‌ఎస్‌సీ వంటివి పెద్ద ఎత్తున పోస్టుల భర్తీకి ప్రకటనలు విడుదల చేశాయి. మరో వైపు బ్యాంకు పీవోలు, క్లర్క్ పోస్టులతో పాటు రైల్వే, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పోలీస్ కానిస్టేబుళ్లు, ఎస్‌ఐలు, ఎస్‌ఎస్‌సీ, త్రివిధ దళాల్లో పెద్ద ఎత్తున నియామకాలు జరగనున్నాయి. కేవలం పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు దేశవ్యాప్తంగా 72 వేల వరకు వరకు భర్తీ కానున్నాయి. బ్యాంకు, రైల్వే కొలువులు వేలాదిగా ఊరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన పది, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే శారీరక దారుఢ్య, రాత పరీక్షల శిక్షణ కోసం నిరుద్యోగులు గ్రామాల విడిచి పట్టణాల బాట పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సివిల్, ఏపీఎస్పీ ఎస్‌ఐలు, కానిస్టేబుళ్ల నియామకాలు చేపట్టనుంది. వీటితో పాటు పలు శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయనుంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి జిల్లా యువత సన్నద్ధమవుతోంది.

పక్కాగా తయారీకి..

రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోస్టులు భర్తీ కానున్న నేపథ్యంలో జిల్లా యువత ముందస్తుగా పక్కా తయారీ చేస్తోంది. . గ్రామాల్లో ఆర్థిక స్తోమత ఉన్న వారు ప్రత్యేక శిక్షణ కోసం విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, హైదరాబాద్ తదితర నగరాలకు పయనమవుతున్నారు. మిగతా వారు నియోజకవర్గ కేంద్రాల్లో అద్దె గదులు తీసుకుని కోచింగు కేంద్రాల్లో శిక్షణ పొందుతున్నారు. ప్రధానంగా డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు బ్యాంకు ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నాల్లో శిక్షణ పొందుతున్నారు. ఎస్‌ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ కోసం అధికంగా కాకినాడ, విశాఖపట్నం, విజయనగరంవంటి ప్రాంతాలకు వెళ్తున్నారు. గ్రామాల్లో కొంత మంది యువకులు కలిసి బృందంగా ఏర్పడి పట్టణ బాట పడుతున్నారు. ఉద్యోగావకాశాలు వచ్చినప్పుడు అందిపుచ్చుకోవాలన్న తపనతో శ్రమిస్తున్నారు.



కొలువుల సాధనలో.. గత నాలుగేళ్లుగా ప్రభుత్వ కొలువులు సాధించిన వారిలో మన జిల్లా యువత ముందంజలో ఉంది. ఇదే స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా 12వేలకు పైగా నిరుద్యోగులు పట్టణాలు, నగరాలకు వెళ్లి పోటీపరీక్షలకు సిద్ధమవుతున్నారు. చీపురుపల్లిలోని జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రోజూ 200 మంది యువకులు కఠోర సాధన చేస్తున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు అవసరమైన శారీరక దారుఢ్యాన్ని పెంపొంచుకోవడాని శ్రమిస్తున్నారు. వీరంతా చుట్టు పక్కల మండలాల నుంచి ఇక్కడికి వచ్చి శిక్షణ పొందుతున్నారు. విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, ఎస్.కోట, గజపతినగరం వంటి ప్రాంతాల్లోను నిరుద్యోగులు పరుగు, దూకడం వంటివి సాధన చేస్తున్నారు. స్థానికంగా ఉంటే ఏవో పనులతో నిరంతర సాధనకు అవకాశం ఉండదన్న భావనతో కొందరు అభ్యర్థులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. విజయవాడ, రాజయమండ్రి, గుంటూరు, విశాఖపట్నం, నంద్యాల, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో శిక్షణ పొందుతున్న వారు వసతి, భోజనం, శిక్షణ నిమిత్తం నెలకు రూ.10 వేల వరకు వెచ్చిస్తున్నారు. మంచి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంత ఖర్చు అయినా ప్రత్యేక శిక్షణ తీసుకోవాలని మొగ్గు చూపుతున్నారు. స్వల్ప కాల శిక్షణతో పాటు ఆరు నెలలు, ఏడాది పాటు దీర్ఘకాలిక కోచింగు పొందుతున్నారు. పండగలకు సైతం ఇళ్లకు రాకుండా అన్నింటిని పక్కన పెట్టి అక్కడే ఉండి పోటీ పరీక్షల తయారీపై దృష్టి కేంద్రీకరిస్తున్నారు.

దీర్ఘకాలిక శిక్షణ పొందుతున్నా



రైల్వే, ఎస్‌ఎస్‌సీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం గత రెండు నెలలుగా విజయనగరంలో శిక్షణ పొందుతున్నాను. లాంగ్‌టర్మ్ కోర్సులో ప్రవేశం పొందాను. రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నాను.. సెలవు రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకదాటిగా శిక్షణ ఇస్తున్నారు.

–సంఘంరెడ్డి రామకృష్ణ, యువకుడు, మెరకముడిదాం మండలం

శ్రమించే తత్వం పెరిగింది



గ్రామీణ యువత సొంతూళ్లను విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లి పోటీ పరీక్షలకు సిద్ధమైతే పట్టుదల, దీక్ష పెరుగుతుంది. పోటీ ఎంతగా, ఎలా ఉందో అర్థమవుతుంది. నేటి యువత మనోభావాల్లో మార్పు కనిపిస్తోంది. అందుకే గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వల్ల ఎక్కువ మంది ఉద్యోగాలు సాధిస్తున్నారు. యువతలో శ్రమించే తత్వం పెరిగింది. ఇది మంచి పరిమాణమే.

– ఎస్.శ్రీనివాస్, ఎస్‌ఐ, గరివిడి

నిన్నటి వరకు ఆ గ్రామంపై ఎవరికి పెద్దగా ఆసక్తి లేదు. పక్క మండలంవారికి తెలియనంత మారుమూల పల్లె అది. సరైన రహదారి లేదు. బస్సు రాదు. గ్రామంలో పెద్దగా చదువుకున్న విద్యావంతులు లేరు. పేరున్న ప్రముఖులు లేరు. అటువంటిది నేడు రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాల్లోనూ గుర్తింపు పొందింది. ఆ ఊరికి జానపద కళతో పేరొచ్చింది. దీని వెనుక గ్రామ యువకుల కృషి ఎంతో ఉంది. తప్పెటగుళ్ల కళనే నమ్ముకున్న వారు.. ఊరికి గుర్తింపు తెచ్చేలా ఏమి చేశారో తెలుసుకోవాలంటే.. పార్వతీపురం ప్రాంతంలోని ఇందుపురం వెళ్లాల్సిందే!

- ❖ పొరుగు రాష్ట్రాల్లో కళా ప్రదర్శనలు
- ❖ ఇందుపురానికి ప్రత్యేక గుర్తింపు



పిరమిడ్ విన్యాసం

ఆ ఊరికి పేరొచ్చింది ... జానపద కళతో

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం/ గ్రామీణం

పార్వతీపురం మండలం గంగాపురం పంచాయతీ ఇందుపురం గ్రామంలో 70 కుటుంబాలున్నాయి. అందరూ యాదవులే. ఎవరూ పెద్దగా చదువుకోలేదు. ఇక్కడున్న బడి అయిదో తరగతి వరకే. గొర్రెల పెంపకం ప్రధాన వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. ఆధునిక పోకడలు, కొరవడిన ఆదరణ వంటి కారణాలతో జానపద కళలు కాలగర్భంలో కలిసి పోతున్నాయి. ఈ పల్లెలోనూ పూర్వీకుల నుంచి వస్తున్న తప్పెటగుళ్ల మోత వినిపించకుండా పోయింది. ఈ కళ కనుమరుగు కాకూడదని గ్రామానికి చెందిన ఎన్.వెంకటరమణ(గంగులు) ఆలోచన చేశారు. పెద్దలతో మాట్లాడి కొన్ని అంశాలు తెలుసుకున్నారు. కొంత మంది గురువుల వద్ద సాధన చేసి మరింత పట్టు పెంచుకున్నారు. గ్రామ యువకుల్లో చైతన్యం తీసుకొచ్చి కళారాధనకు శ్రీకారం చుట్టారు. వారితో సాధన చేయించి కళాకారులుగా తీర్చిదిద్దారు. ప్రదర్శనలు, సంబరాలు, వారాల పండగలు వంటి ప్రత్యేక దినాల్లో తప్పెటగుళ్ల ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నారు. ఆ నోటా.. ఈనోటా కళా ప్రతిభకు ప్రాచుర్యం లభించింది. అలా పక్క మండలాలు, జిల్లాలో శుభకార్యాలు, ప్రత్యేక దినాల్లో వీరి ప్రదర్శనలు తప్పనిసరిగా మారాయి. తప్పెట వాయిద్యాన్ని గుండెకు కట్టుకొని వేళ్లతో వాయిస్తూ, లయబద్ధంగా కాళ్లను కదిపి గజ్జెలను మోగిస్తూ చేసే నృత్యాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. పదిహేను నుంచి 20 మంది కళాకళారులు బృందంగా రామాయణ, మహాభారం ఇతివృత్తాలతో పాటు జానపద గీతాలను ఆలపిస్తూ ప్రదర్శన ఇస్తున్నారు. అలుపు లేకుండా పిరమిడ్లు, విన్యాసాలు చేస్తూ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం ప్రారంభించినా పరిసర మండలాల్లో ఈ కళాకారులే ప్రచారం నిర్వహిస్తున్నారు. అలా తప్పెటగుళ్ల ప్రదర్శనతో మూరుమూలనున్న ఇందుపురానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.

వందలాది ప్రదర్శనలు



అనతి కాలంలోనే ఇందుపురం కళాకారులు వందలాది ప్రదర్శనలు ఇచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో వీరి తప్పెటగుళ్ల ప్రదర్శన ప్రముఖులను ఆకట్టుకుంది. మరిన్ని అవకాశాలను తెచ్చింది. సంక్రాంతి సంబరాల్లోనూ ప్రశంసలు అందాయి. ఉత్తరకోస్తా జిల్లాలతో పాటు పక్కనున్న ఒడిశా రాష్ట్రంలోనూ ప్రదర్శనలు ఇచ్చినట్లు **గురువు వెంకటరమణ** తెలిపారు.

యువత ఆసక్తి

చరవాణులు, అంతర్జాలం, సినిమాలు రాజ్యమేలుతున్న రోజుల్లో నేటితరం జానపద కళలకు ఒకింత దూరమే. ఈ గ్రామ యువత మాత్రం తరతరాల నుంచి సంప్రదాయంగా వస్తున్న తప్పెటగుళ్ల కళాసాధనకు ఆసక్తి చూపుతోంది. పార్వతీపురంలో ఐటీఐ చదువుతున్న లక్ష్మణనాయుడు చిన్నప్పటి నుంచే తప్పెటగుళ్ల కళపై పట్టు సాధించారు. ఇలా గ్రామ యువత రాటుదేలారు. కష్టమైన విన్యాసాలను అవలీలగా చేస్తూ అబ్బురపరుస్తున్నారు. గ్రామంలో ప్రతీ ఇంటిలోనూ కళాకారుడు ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.




కొత్తవలసలో ప్రారంభోత్సవ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా

న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

ఆక్సిజన్ వాయువు లేనిది వస్తువులు మండవు. ప్రయోగాలు లేనిదే సైన్సు పాఠాలు పండవు. అందుకనే బడులను ప్రయోగాలకు వేదికగా చేయాలి. విద్యార్థుల ఆలోచనలకు ఉపాధ్యాయులు మరింత పదును పెట్టాలి. చిన్నపాటి అంశాలైనప్పటికీ ప్రయోగపూర్వకంగా చేయించి వెన్నుతడితే వారికి ఉత్తేజాన్నిస్తుంది. బడుల్లో ప్రయోగాలకు పెద్ద పీట వేసేలా నేడు సిలబస్ అమలవుతోంది. నిరంతర సమగ్ర మూల్యాంకనం విధానంలో ప్రయోగాలు చేసేలా పాఠ్యాంశాలున్నాయి. కొందరు విద్యార్థులు సొంతంగా కాకుండా అంతర్జాలంలో ఉన్న వాటినే మక్కీకి మక్కీ దించేసి వాటినే ప్రాజెక్టులుగా చూపెడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఒక ప్రయోగం సమస్యకు పరిష్కారం చూపేలా ఉండాలి. దీనికి ఉపాధ్యాయుల మేధాశక్తి కూడా తోడు కావాలి. అప్పుడే విద్యార్థులు సొంతంగా ప్రయోగాలు చేసేందుకు వీలుంటుంది. ప్రస్తుతం ఎన్‌సీఈఆర్టీఈ, ఎస్‌సీఈఆర్టీఈ, సీబీఎస్‌ఈ రూపొందించిన పాఠ్యాంశాల్లో తరగతి గదుల్లో చేసే ప్రయోగాలు చాలా వరకు ఉన్నాయి.



ప్రయోగాల పోటీల్లో జిల్లాస్థాయి బహుమతిని అందుకుంటున్న కరకాం పాఠశాల విద్యార్థిని



- ● ప్రయోగాలతో సృజనాత్మకతకు పదును
- ● కావాల్సిందిల్లా ఉపాధ్యాయుల చొరవే!

రూ.5వేలు ఉంటే చాలు..

తరగతి గదిలో చేసే ప్రయోగాలకు పరికారాల కోనుగోలుకు రూ.2 వేలు నుంచి రూ.5 వేలు వరకు ఉంటే సరిపోతుంది. ఫలితంగా ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్యాంశాల్లో ఇచ్చిన ప్రయోగాలను విద్యార్థులు ఎంచక్కా చేసేందుకు వీలుంది. ఒక్కసారి కోనుగోలు చేస్తే కొన్నాళ్లపాటు ఉపయోగపడుతుంది. పాఠశాలకు వచ్చే నిర్వహణ నిధుల నుంచి ప్రయోగ పరికరాలను కోనుగోలు చేస్తే మేలు. ఆ దిశగా జిల్లాలో అన్ని పాఠశాలలు చొరవ తీసుకోవాలి.

దేశాన్ని వెన్నాడుతున్న సమస్యలకు పరిష్కరం చూపాలి.. అందుకు తరగతి గది నుంచే పరిశోధన ప్రారంభం కావాలి.. దీనికి కావాల్సిందిల్లా ఉపాధ్యాయుల సహకారం. కొత్త ఆలోచనలను ఆచరణలో పెట్టాలి. విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రయోగాలతో పదును పెట్టాలి. అపుడే సమాజంలో సమస్యలు తీరేలా మార్గం సుగమం అవుతుంది. ఇదే సమయంలో వారు పరిశోధనా రంగంవైపు మరలడానికి ఆస్కారం ఉంటుంది. ఇంకోవైపు చదువుల ఒత్తిడిని అధిగమించే అవకాశం ఉంటుంది.. అందుకనే విద్యార్థుల్లో పురుడుపోసుకునే సృజనాత్మక ఆలోచనలకు రూపం ఇచ్చేలా బడులే వేదిక కావాలి. భావి భారత శాస్త్రవేత్తలుగా అడుగులు ముందుకు పడాలి.

ఆచరణలో ఆలోచనలు ...బడులే వేదికవ్వాలి

బాల్యం నుంచే ప్రయోగాలు

ప్రయోగం అంటే ఇంటర్మీడియట్ విద్య నుంచి కాదన్న వాస్తవాన్ని అంతా గుర్తించాలి. మూడో తరగతి నుంచే ప్రయోగాలను చిన్నారులతో మొదలు పెట్టించవచ్చు. ఇలా బాల్యం నుంచే ప్రయోగాల ప్రస్థానం ఉన్నత విద్యవరకు కొనసాగుతూనే ఉంటుంది. ఫలితంగా విద్యార్థులకు గణితం, సైన్సు రంగాల్లో పరిశోధనల పట్ల శ్రద్ధాసక్తులు మరింత పెరుగుతాయి. అలా దేశాన్ని వెంటాడే సమస్యలకు పరిష్కరం దొరికే అవకాశాలుంటాయి. విద్యార్థులకు నచ్చిన రంగంలో పరిశోధనలతోనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందన్న విషయాన్ని ఉపాధ్యాయులు కూడా గుర్తించాలి.

ఏం చేస్తే బాగుంటుంది

పాఠశాలల్లో ప్రయోగాల నిర్వహణకు అవసరకమైన పరికారాల కోనుగోలుకు నిధులు కొరత ఉంటే ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించాలి. పూర్వ విద్యార్థుల సహకారాన్ని తీసుకుంటే వారు తప్పకుండా స్పందించే అవకాశం ఉంటుంది. సామాజిక స్పృహతో ఉపాధ్యాయులు కూడా కొంత మొత్తం కేటాయించినా ప్రయోగాల పరికరాల కొరత తీరుతుంది.. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం పొందవచ్చు. పెద్ద మొత్తం కావాల్సి వస్తే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆర్థికసాయం కోరవచ్చు. ఇలా మనసుంటే.. ఇలా ముందుకు సాగవచ్చు. బడుల్లో విద్యార్థులతో ప్రయోగాలను పూర్తిస్థాయిలో చేయించే బాధ్యత ఉపాధ్యాయులదే. మరి ఈ దిశగా పరస్పర సహకారంతో ముందుకు సాగుదామని ఆశిద్దాం.



పుర్రేయవలసలో ప్రయోగం చేస్తున్న అయిదో తరగతి విద్యార్థులు

నేటి సమాజానికి అనుబంధంగా..

ప్రస్తుతం పాఠ్యాంశాల్లో ఇచ్చిన ప్రయోగాలు నేటి సమాజాన్ని పీడిస్తున్న సమస్యలపైనే. విద్యుత్తు, సైకిల్ మరమ్మతులు , సినిమా ప్రాజెక్టర్ నిర్వహణ.. ఇలా మన చుట్టు అంశాలనే తరగతి గదిలో అవగాహన కలిగిస్తే.. విద్యార్థులు ఆసక్తితో ప్రయోగాలు చేసేందుకు ముందుకొస్తారు. దీని వల్ల సైన్సు సూత్రాలు నిత్య జీవితంలో అన్వయించుకుని సమస్యలకు పరిష్కరాలు కనుగోనే సామర్థ్యం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతే కాకుండా అన్ని వృత్తుల వారినీ గౌరవించేలా చేస్తుందని జిల్లాకు చెందిన మానసిక శాస్త్రవేత్త డాక్టర్ ఏవీ రాజశేఖర్ తెలిపారు.

జిల్లాలో ఆదర్శంగా..

● చీపురుపల్లి మండలం పుర్రేయవలస ప్రాథమిక పాఠశాలలో గత నాలుగేళ్లుగా సైన్సు, గణిత పాఠ్యాంశాలు ప్రయోగాలు పక్కాగా చేయిస్తున్నారు.. ఇక్కడ పరికారాలను పాఠశాల నిర్వహణ నిధులు, ఉపాధ్యాయుల ఆర్థిక సాయంతో కోనుగోలు చేశారు. కొన్నేళ్ల పాటు వీటి కొరత వేధించదు. అలా అందుబాలులో ఉన్న పరికారాలతో విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతేడాది పాఠశాల విద్యాశాఖ కమిషనర్ పి.సంధ్యారాణి పాఠశాల సందర్శనలో వీరి ప్రయోగాలను మెచ్చుకున్నారు. ఉపాధ్యాయులనూ అభినందించారు. ● బొండపల్లి మండలం అంబటివలస ప్రాథమిక పాఠశాల సైతం పాఠ్యాంశాలపై ప్రయోగాలతో ముందుకు సాగుతోంది. ● గంట్యాడ మండలం రామభద్రపురం ప్రాథమిక పాఠశాలలో గణితం, సైన్సు పాఠ్యాంశాల్లో ఇచ్చిన ప్రయోగాలను విద్యార్థులతో చేయిస్తున్నారు. ఇక్కడ ఉపాధ్యాయులు శ్రద్ధతీసుకుంటూ జిల్లా అధికారుల మన్ననలు పొందుతున్నారు. ● గంట్యాడ మండలం పెదమజ్జిపాలెం ప్రాథమిక పాఠశాల కూడా ప్రయోగాత్మక బోధనతో ఆదర్శంగా నిలుస్తోంది.● చీపురుపల్లి మండలం కరకాం ప్రాథమిక పాఠశాల జిల్లాస్థాయిలో ప్రయోగాలకు బహుమతిని పొందింది.



రామభద్రపురం పాఠశాల విద్యార్థుల ప్రయోగాన్ని జిల్లా అధికారులకు వివరిస్తున్న ఉపాధ్యాయిని ఉషారాణి

ఆలోచనలకు రూపం ఇవ్వాలి

విద్యార్థుల ఆలోచనలకు ఉపాధ్యాయులు ప్రయోగపూర్వకంగా రూపం ఇవ్వాలి. అప్పుడే వారిలో దాగిన సృజనాత్మకత బయటకు వస్తుంది. ఈ దిశగా ఉపాధ్యాయులు చొరవ తీసుకుంటే విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దవచ్చు.

– ఎ.ఉషారాణి, ఉపాధ్యాయిని, రామభద్రపురం ప్రాథమిక పాఠశాల, గంట్యాడ మండలం

ప్రయోగాలతో ముందుకు సాగాలని..



ప్రయోగాలతో విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుంది. మా పాఠశాలలో ప్రయోగ పూర్వక బోధనకు శ్రీకారం చుట్టాం. గణితం, సైన్సు, సాంఘిక శాస్త్రం ఇలా ఏ పాఠ్యాంశంలోనైనా ఇచ్చిన ప్రయోగాలను శాస్త్రీయ దృక్పథంతో కొనసాగిస్తున్నాం. దీనివల్ల విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం పెరుగుతుంది. సమస్యకు పరిష్కారం కనుగోనేలా వారిని ప్రేరేపిస్తుంది.

–ఎం.ఎస్.ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు, పుర్రేయవలస ప్రాథమిక పాఠశాల, చీపురుపల్లి మండలం

నేడు అండర్-14 ఫుట్‌బాల్ ఎంపికలు

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: ఈ నెల 21 నుంచి 23 వరకు అనంతపురం జిల్లాలో జరగనున్న అండర్-14 రాష్ట్ర స్థాయి బాలుర ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా స్థాయి ఎంపికలు 17న గురువారం నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి పి.శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తగిన ధ్రువీకరణపత్రాలు పట్టుకొని రాజీవ్ క్రీడామైదానానికి హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అథ్లెటిక్స్ క్రీడాకారులు సిద్ధంగా ఉండాలి

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: కడప జిల్లాలో ఈ నెల 19 నుంచి 21 వరకు జరగనున్న అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి వెళ్లనున్న క్రీడాకారులు సిద్ధంగా ఉండాలని సంఘం కార్యదర్శి డి.వి.వి.అప్పలరాజు తెలిపారు. 18న ఉదయం 9 గంటలకు అర్హత పత్రాలు తీసుకొని విజయనగరం రైల్వేస్టేషన్‌కు హాజరుకావాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని బి.లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీరాములు బుధవారం తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో గురువారం నుంచి శనివారం వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు వీరు ఎంపికైనట్లు చెప్పారు. ఏడోతరగతి చదువుతున్న పోతనాపల్లి గ్రామానికి చెందిన సతీష్‌కుమార్ అండర్-13 బాలుర విభాగంలో సింగిల్, డబుల్స్ పోటీలకు, తొమ్మిదో తరగతి చదువుతున్న మామిడిపల్లి గ్రామానికి చెందిన చలపతిరావు అండర్-15 విభాగంలో సింగిల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. గతనెల ఆరు నుంచి తొమ్మిదో తేదీ వరకు జిల్లా క్రీడా సాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు వీరు ఎంపికైనట్లు స్పష్టం చేశారు. సతీష్ డబుల్స్ చలపతిరావుతో కలిసి ఆడతాడన్నారు.



ప్రధానోపాధ్యాయిని, వ్యాయామ ఉపాధ్యాయినితో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించాలి



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ఛైర్మన్, ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: రాజమండ్రిలో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సంఘ ఛైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 19 వరకు రాజమండ్రిలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-13, 15 బాల, బాలికల బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా నుంచి రెండు జట్లు పయనమయ్యాయి. ఈ సందర్భంగా రెండు జట్లు క్రీడాకారులను ఆయన క్రీడా కార్యాలయంలో అభినందించారు. బ్యాడ్మింటన్‌కు మంచి ఆదరణ ఉందని, దీన్ని స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారి ఎన్.సూర్యారావు, కార్యదర్శి వై.కుసుంబచ్చన్, కోశాధికారి నున్న సురేష్, ఎస్‌బీవీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలకు కృషి

- సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించిన ఎస్ఈ గంగాధర్

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఈపీడీసీఎల్ విజయనగరం సర్కిల్ పర్యవేక్షణ ఇంజినీరు ఎన్.గంగాధర్ అన్నారు. బుధవారం దాసన్నపేట విద్యుత్తు భవన్‌లో ఆయన స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఎస్ఈ ఛాంబరులో వీడియో కాన్ఫరెన్స్ జరుగుతున్న నేపథ్యంలో కార్యాలయ సీసీ ఛాంబరులో ఫిర్యాదులను ఆయన తీసుకున్నారు. విజయనగరం పట్టణంలోని ఆచంట గార్డెన్స్‌లో నివాస గృహానికి బిల్లు ఎక్కువగా వచ్చిందని, జమ్ము నారాయణపురం గ్రూపు ఇంటి నిర్మాణానికి సంబంధించిన విద్యుత్తు సర్వీసు కోసం, విజయనగరం పట్టణం పూల్‌బాగ్ కాలనీలో ఇంటికి రీడింగ్ తీయకుండా డోర్ లాక్ స్టేటస్ చూపించి బిల్లు ఇస్తున్నారని, ఈ విధంగా ప్రతి నెల జరుగుతుందని, ఇంటికి తాళం వేయడం జరగదని, ఎవరో ఒకరు ఉంటారని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఏఈ ఎక్స్‌పెండేచర్ ఎస్.నరసింగరావు, ఏఓ రెవెన్యూ జగన్నాథరెడ్డి, సీసీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న గంగాధర్

CLASSIFIEDS

BUSINESS SERVICES

విజయనగరంలో ఎక్కడైనా మీ వివాహాది శుభకార్యములకు మరియు కేటరింగ్‌లకు 10, 15, 20 లీ॥ పెరుగు బకెట్లు, పన్నీరు ఆర్డరుపై సప్లై చేయబడును. Con: 9494112222.

REAL ESTATE

విజయనగరం జిల్లాలో ఎక్కడైనా మీకు నచ్చిన విధంగా "మెటీరియల్ కాంట్రాక్ట్"పై 100% వాస్తుతో ఇల్లు కట్టి ఇవ్వబడును. Con: 9581761234.

FLAT FOR SALE

VZM, బాలాజీనగర్ న్యూసెంట్రల్ స్కూల్ దగ్గర (గ్రూప్ హౌస్ నందు (G+2) 2 BHK Flats (825 Sft) అమ్మకమునకు కలవు. Con: 8008899285.

PLOT FOR SALE

రైల్వేస్టేషన్ వెనుక గోసాల ఎదురుగా 200, 150 గజాలు ఇంటి స్థలములు అమ్మకమునకు కలవు. Cont No: 7702392889, 9110309746.

విజయనగరం నూతన రింగ్‌రోడ్‌కి ఆనుకొని రామనారాయణం టెంపుల్ దగ్గర ఆధునాతన సదుపాయాలతో Vuda Plots అతి తక్కువకు అమ్మకమునకు కలవు. సం॥ 9866416464.

VZM- VSP మెయిన్‌రోడ్ పేరింగ్‌లో MVGR కాలేజి, క్రికెట్ స్టేడియం ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయాలతో ఇంటి స్థలములు కలవు. Spot Reg. Con: 8978272779, 9441160231.

విజయనగరం-జమ్మునారాయణపురం దగ్గర మెయిన్‌రోడ్ దగ్గరలో సూర్య లే-అవుట్‌లో 223 చ॥గ॥లు ఇంటి స్థలాలు అమ్మకమునకు కలవు. Con: 9494011116.

TO-LET

COMMERCIAL

VZM కొత్తపేట నీళ్ల ట్యాంక్ జం॥ వద్ద మెయిన్ రోడ్డు పక్కన 200 చ॥గజాలు. గోడౌన్+ ఆఫీస్ అద్దెకు కలదు. ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ ఏజెన్సీ కమర్షియల్‌కు. 7702248696.

JOBS

HDFC BANK ఆథరైజ్ ఏజెన్సీ అయిన SSV Associates నందు పర్సనల్ లోన్స్ ప్రొడక్ట్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Con: 8885802000, 9052509345.

BUSINESS SERVICES

BUSINESS OFFER

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 77310 89570, (నో ఛార్జెస్).

సత్యదేవ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 98854 34599.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

శ్రీ బాలాజీ టెక్స్‌టైల్ మార్కెట్ కంటోన్మెంట్ నందు వినాయకచవితి ఉత్సవములు జరుపుకొనుచున్న పాస్టర్స్ మరియు ఇతర తిను బండారములు స్టాల్స్ పెట్టుటకు సంప్రదించండి. 9440193331.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట పైజా, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PROFESSIONAL SERVICES

ASTROLOGY

సమస్యలలో సతమతం అవుతున్నారా! అనుకున్న పనులు అవ్వటం లేదా, మీకు జరిగే పనులు జరగటం లేదా, కుటుంబ గొడవలు, మనశాంతి ప్రే. పూజలు ఎటువంటి గుప్త సమస్యలు ఉన్నవారు సంప్రదించండి. శ్రీ చక్రసిద్ధి జ్యోతిష్యం పం॥ రామచంద్ర జ్యోతిషాచా, మహారాజు హాస్పిటల్ ఎదురుగా VZM. 9030055589.

REAL ESTATE

ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు, పొలాలు స్థిరాస్తులు వెంటనే కొనబడును & లేదా వాటిపై వెంటనే లోన్స్ ఇవ్వబడును. బ్యాంకులోన్సున్నా కొనబడును/ ఇవ్వబడును. నో బ్రోకర్స్ ✆ 7730908333.

FLAT FOR SALE

2&3 BHK Flats for sale at VUDA Colony, near Bangaramma Temple. Work in progress. 100% Vastu, Loan facilities. Cont: 7386570375, 9959469405.

LAND FOR SALE

సాలూరికి 12 కి॥మీ॥లలో 6 ఎకరాల నీలగిరితోట, 2 కి॥మీ॥లలో 6 ఎకరాల టేకుతోట అమ్మకమునకు కలదు. Cont: 7780517443, 7675997817.

PLOT FOR SALE

100% డెవలప్‌మెంట్ పూర్తైన VUDA హౌసింగ్ లేఅవుట్, విజయనగరం 'Y' జం॥ రామనారాయణం దగ్గర & వివాద NH-5 ఫేసింగ్‌తో VUDA ప్లాట్లు విల్లాస్, డూప్లెక్స్ విల్లాస్, స్పాట్ రిజి/ బ్యాంక్ లోన్‌తో కలవు. ✆ 9394077999.

విజయనగరం, తోటపాలెం, నాయుడుతోట నందు 60x22 1/2 అడుగులు 150 చ॥గ॥ అప్రూవ్డ్ లేఅవుట్ (LIC బిల్డింగ్ వెనుక) ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. 9492736410.

విజయనగరం పట్టణానికి అతి దగ్గరలో వుడా ప్లాట్స్, DTCP ప్లాట్స్ & పంచాయతీ ల్యాండ్ కన్వర్టన్‌తో ప్లాట్లు అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. Cont: 9494465147.

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకమునకు కలవు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 బోస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.

JOBS

Wanted Room Boys at Hotel in Gajuwaka. Salary with Food and Accommodation. Contact: 9985190996.

అర్జెంట్‌గా కావలెను. హైదరాబాద్, పలాస, బొబ్బిలి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంలో హెల్పర్స్, ప్యాకర్స్, సెక్యూరిటీ, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572707.

Kelvinator Water Purifiers నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 8 to 12000 /- + ఇన్‌సెంటివ్స్ డీలర్‌షిప్ కొరకు సం॥ 7997698298.

VZM, SKLM లో ఉద్యోగ అవకాశములు. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు - 8 వేలు తరువాత 20 వేలు - 25 వేలు + బైక్. Cont: 9640523050.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ మెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. మంచి జీతం, భోజన వసతి కలదు. & లేడీ హెల్పర్స్ సా॥ 5 to 9.30 PM కావలెను. 9030044105.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. వయస్సు: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

10th, ఇంటర్ అభ్యర్థులకు ప్రముఖ జాబ్‌మేళా సంస్థ "ఆదర్శ" నందు పర్మినెంట్ ఉద్యోగాలు. ట్రైనింగ్‌లో జీతం, ఉచిత వసతి సౌకర్యం మరియు శ్రీకాకుళం, విజయనగరంలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. వివరాలకు ✆ 70324 62167.

Hydలో 5 Star Hotelsలో పిలిం యార్డ్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30 సం॥ రూం + మీల్స్ ఫ్రీ. జీ॥ 12000-14500/- ✆ 9553973019.

ప్రధాన ఆగ్రో ఇండస్ట్రీస్ (ఎక్స్పోర్ట్) ట్రాక్టర్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, గజపతినగరం. టూ వీలర్ తప్పనిసరి. Cont: 9440031092.

ఉద్యోగ అవకాశాలు Spot Joining ప్రముఖ సంస్థ నందు Job చేయుటకు యువతకు ఉచిత శిక్షణ స్టైఫండ్ 7 వేలు + ప్రీరూమ్ Job పర్మినెంట్ చేసి 20 వేలు + బైక్ సదుపాయం. అర్హత 10th, ఇంటర్, డిగ్రీ P/F 9177824459.

SECURITY GUARDS

వైజాగ్‌లో డాక్యార్డు, పోర్టు, స్టీల్‌ప్లాంట్, ఎయిర్‌పోర్టు & సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేయుటకు "సెక్యూరిటీగార్డ్స్" 10th పాస్/ఫెయిల్. జీతం: 12,000/- - 18,000/- రూము, భోజనం కలదు. 9666040900.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 185 /- మాత్రమే
సంప్రదించండి:
9000866020,
8008709765

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సాలూరులోనే జోరు... మిగతాచోట్ల ఆపేశారు!



సాలూరు పట్టణంలో ఐపీడీఎస్ పథకం కింద విద్యుత్తు తీగలు మారుస్తున్న కార్మికులు

- ఐపీడీఎస్ ద్వారా విద్యుత్తు పనులు సాలూరులో వేగవంతం
- విజయనగరంలో ప్రారంభించి వదిలేశారు
- బొబ్బిలి, పార్వతీపురంలో మొదలుకాని వైనం

జిల్లాలోని నాలుగు పురపాలికల్లో విద్యుత్తు అంతరాయాలు తగ్గించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈమేరకు పనులు కూడా కొన్నిచోట్ల ప్రారంభమయ్యాయి. కానీ సాలూరు తప్ప విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం పురపాలికల్లో నత్తనడకన సాగుతున్నాయి. అధికారులు, స్థానిక పాలకులు చొరవ తీసుకుంటే 'కొత్త'గా వెలుగులు నిరంతం వస్తాయి.

– సాలూరు, న్యూస్‌టుడే

కేంద్ర ప్రభుత్వం 24 గంటలు అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేసేందుకు రాష్ట్రంలో కొన్ని జిల్లాలను ఎంపిక చేసింది. వాటిలో విజయనగరం జిల్లాకు అవకాశం చోటు కల్పించింది. ఈదశలో జిల్లాలో సాలూరు, విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి పురపాలక సంఘాల్లో ఈ పథకం అమలుకు రూ.34 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు సాలూరులోనే ముందుగా గత ఏడాది మే నెలలో ప్రారంభించారు. తర్వాత విజయనగరం పురపాలికలో కొన్ని పనులు చేసి నిలిపివేశారు. బొబ్బిలి, పార్వతీపురం పురపాలికల్లో పనులు ఇంకా ప్రారంభించాల్సి ఉంది. సాలూరులో మాత్రం వేగంగా కొనసాగుతున్నాయి. మిగతా పురపాలికల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. వాస్తవానికి ఈ ఏడాది మే నెలలోనే అన్ని చోట్ల పనులు పూర్తి చేయాల్సిఉంది. కాని అలా జరగలేదు. సాలూరులోను గత ఏడాది మే, జూన్ నెలల్లో పనులు చేసి కొన్ని ప్రాంతాలలో విద్యుత్తు లైన్లు మార్పుచేసి విడిచిపెట్టారు. దీంతో సాలూరు పట్టణంనకు చెందిన వినియోగదారుల మండలి కార్యదర్శి జె.సీతారామ్ ఈపీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్‌ను కలసి ఫిర్యాదు చేయడంతో మళ్లీ రెండు నెలలుగా ఇక్కడ పనులు కొనసాగుతున్నాయి. వేగవంతంగా అవుతున్నాయి. 1939లో ఏర్పాటుచేసిన విద్యుత్తు లైన్లు నేటికీ వినియోగంలో ఉన్నాయి. పలుచోట్ల కాల పరిమితి దాటడంతో తీగలు తెగిపడుతున్నాయి. వీటి వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది. ఐపీడీఎస్ పథకం కింద ఇలాంటి విద్యుత్తు లైన్లు తొలగించి కొత్త వాటిని ఏర్పాటుచేస్తున్నారు.

సాలూరులో జోరుగా...: సాలూరు పురపాలక సంఘంలో పనులు వేగవంతంగా జరిగాయి. ఇందుకు కారణం పట్టణ వినియోగదారుల మండలి కార్యదర్శి జె. సీతారామ్ అనే చెప్పాలి. ఆయన పట్టణంలో పలు వీధుల్లో పర్యటించి ఏఏ పనులు చేయాలో గుర్తించి అధికారులకు ప్రతిపాదించారు. ట్రాన్స్‌కో అధికారులు ఈయన చెప్పిన ప్రకారం పనులు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. పనుల జాప్యం కావడంపై ఏపీఈపీడీసీఎల్ సీఎండీని కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో సీఎండీ ఎం.ఎం.నాయక్ స్పందించి కన్‌స్ట్రక్షన్ డీఈ, ట్రాన్స్‌కో డీఈ ఆపరేషన్స్‌లకు త్వరితగతిన సాలూరులో పనులు చేయాలని ఆదేశించారు. ఈమేరకు పనులు కొనసాగుతున్నాయి. సాలూరు పట్టణంలో 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 20 ప్రాంతాల్లో అవసరమని ప్రతిపాదించగా 12 చోట్ల ఏర్పాటుచేశారు. మరో 8 అవసరం ఉంది. పట్టణంలో చాలా చోట్ల విద్యుత్తు స్తంభాలు శిథిలావస్థకు చేరి పడిపోయే స్థితిలో ఉన్నాయని 40 కొత్తవి ఏర్పాటుచేయాలని కోరగా ఇప్పటివరకు మూడు మార్పుచేశారు. ఇంకా 37 మార్చాల్సి ఉంది. కొత్తగా 10 ప్రాంతాలలో 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం కాగా నాలుగు మాత్రం ఏర్పాటుచేశారు. 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించి కొత్తగా పది చోట్ల 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేయాలని కోరారు. వీటిని మంజూరు చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 14 కిలోమీటర్లు కండక్టరు లైన్లు మార్పుచేశారు. ఇంకా 15 కిలోమీటర్లు లైన్లు మంజూరు కావాల్సి ఉంది.

పలువురి సేవలకు సత్కారం: జిల్లాలో నాలుగు పురపాలక సంఘాల్లో కంటే సాలూరులోనే ఈ పనులు వేగవంతం చేసినందుకు వినియోగదారుల మండలి ప్రతినిధులు ట్రాన్స్‌కో డీఈ మసిలమణి, ఏడీఈ అప్పారావు, ఏఈ పెద్దినాయుడు, కనస్ట్రక్షన్ డీఈ మూర్తి, ఏడీఈలతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనులు చేస్తున్న కార్మికులను సైతం సత్కరించారు.

అంతరాయం నివారించేలా..: పట్టణాల్లో పూరాతన విద్యుత్తు లైన్లు ఉండడం, పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యానికి మించి కనెక్షన్లు ఇవ్వడం, కొత్తగా ఏర్పాటుచేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుత్తు సరఫరాకు అవరోధం కలుగుతోంది. ఐపీడీఎస్ పథకం కింద పాత, కాలపరిమితి దాటిన లైన్లు తొలగించి, కొత్త కండక్టరు లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్ స్థాయికి మించి కనెక్షన్లు ఉండడంతో లోవోల్టేజీ సమస్య ఏర్పడుతుంది. దీన్ని నివారించేందుకు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి అధిక సమార్థ్యమున్న కొత్తవి ఏర్పాటుచేస్తారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పాత విద్యుత్తు లైన్లు తొలగించి కొత్తవి ఏర్పాటుచేస్తారు. 40 కేవీ ట్రాన్స్‌ఫార్మరు ఉన్న చోట 100కేవీ, 100 కేవీ ఉన్న చోట 160 కేవీ ఏర్పాటు చేస్తారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది.

జిల్లాలో పనులు తీరు ఇలా...: నాలుగు పురపాలక సంఘాల్లో ఐపీడీఎస్ పథకం కింద ప్రతిపాదించిన పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు నిర్వహించినవి అంతంత మాత్రంగానే ఉన్నాయి. జిల్లాలో నాలుగు పురపాలక సంఘాల్లోను 33 కేవీ విద్యుత్తు లైన్లు 515.4 కిలోమీటర్లు మార్చాల్సి ఉంది. ఇప్పటి వరకు 8 కిలోమీటర్లు మార్చారు. 11 కేవీ విద్యుత్తు లైన్లు 50.75 కిలోమీటర్లకుగాను 26.4 కిలోమీటర్లు మార్పుచేశారు. మిగతావి మార్చాల్సి ఉంది. ఎల్‌టీ విద్యుత్తు లైన్లు 22 కిలోమీటర్లకు గాను 13.87 కిలోమీటర్లు మార్పుచేసినట్లు అధికారులు చెబుతున్నారు. 686 ట్రాన్స్‌ఫార్మర్లు నిర్వహణ పనులు చేయాల్సి ఉండగా 514 పనులు పూర్తిచేశారు. కొత్తగా 122 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేయాల్సి ఉండగా 66 ఏర్పాటుచేశారు. మిగతా పనులు చేయాల్సి ఉంది.



పాతకండక్టరు తీగ తొలగించి వేసేందుకు సిద్ధంగా ఉన్న కొత్త తీగ

అవసరమైన పరికరాలు సమకూరుస్తాం..

సాలూరు పురపాకల సంఘంలో వినియోగదారుల మండలి ప్రతినిధులు సూచించినట్లుగా విద్యుత్తు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పునకు కన్‌స్ట్రక్షన్ విభాగం వారు చర్యలు తీసుకుంటారు. వారు చేయని పనులు డీఈగానా బడ్జెట్‌లో సమకూర్చి, సాలూరులో నిరంతర విద్యుత్తు సరఫరా అయ్యేలా చేస్తాం. సాలూరు 32/33 కేవీ విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభం కానుంది. దీంతో అసలు విద్యుత్తు అంతరాయాలు ఉండవు.

– మసిలామణి, ఏడీఈ, ట్రాన్స్‌కో, బొబ్బిలి

సెప్టెంబరులోగా పూర్తి చేసేందుకు చర్యలు..

విజయనగరం జిల్లాలో నాలుగు పట్టణాల్లోను సెప్టెంబరు నెలఖరులోగా ఐపీడీఎస్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సాలూరులో అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్తులైన్లు సాధ్యమైనంత వరకు మంజూరు చేస్తాం.

– ఏవీఎస్ఎన్.మూర్తి, కన్‌స్ట్రక్షన్ డీఈ విజయనగరం

విశ్రమించేది లేదు..

సాలూరు పట్టణంలో ఐపీడీఎస్ పథకం కింద తాము సూచించిన పనులు పూర్తిస్థాయిలో అయ్యే వరకు విశ్రమించేదిలేదు. ట్రాన్స్‌ఫార్మర్ల మార్పుతో పాటు కొత్తవి ఏర్పాటుచేయాలి. 157 ట్రాన్స్‌పార్మర్ల వద్ద ఏబీ స్విచ్‌లు ఏర్పాటుచేయాలి. పనులు సకాలంలో పూర్తి చేయకుంటే ఏపీఈపీడీసీఎల్ సీఎండీని కలసి మళ్లీ సమస్యలు వివరిస్తాం.

– జె.సీతారామ్, వినియోగదారుల మండలి కార్యదర్శి, సాలూరు

ఎస్సీలు చరిత్ర నిర్మాతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిపై అట్రాసిటీ కేసు పెట్టాలని జేసీకి ఫిర్యాదు



జేసీ శ్రీకేష్‌లత్కర్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తున్న ఎస్సీ సంఘాల నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వారసులు ఎస్సీ, ఎస్టీలని, ఈ దేశ చరిత్రలో చరిత్ర నిర్మాతలమే కానీ తాము చరిత్ర హీనులం కాదని ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు ధ్వజమెత్తారు. మార్కెటింగ్ శాఖామంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీలపై వివక్ష చూపుతూ ఎస్సీలుగా పుట్టాలని ఎవరు కోరుకోరు, ఎస్సీలకు చదువు రాదు. వీరికి రిజర్వేషన్లు వద్దు అంటూ మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. ఆదినారాయణరెడ్డికి రాష్ట్ర మంత్రిగా కొనసాగే అర్హత లేదని నాయకులు దుయ్యబట్టారు. ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య దేశంలో ఎస్సీ, ఎస్టీల జీవితాలు అంధకారంలో ఉన్నాయని, మంచినీరు లేని గ్రామాలు, విద్యుత్తు సౌకర్యం లేని పల్లెలు, పాఠశాలలు, వైద్య సౌకర్యం లేని గుడిసెలు, వేల గ్రామాలు ఉన్నాయన్నారు. ఇవి ఈ అగ్రకుల పాలకులకు కనిపించ లేదా....? అన్ని నాయకులు ప్రశ్నించారు. ఎస్సీలపై అనుచిత పదజాలం వాడిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించాలని, శాసనసభ్యత్వానికి రాజీనామా చేయాలని నాయకులు డిమాండు చేశారు. మంత్రిపై అట్రాసిటీ కేసు పెట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీకేష్‌లత్కర్ ఫిర్యాదు చేశారు. జేసీని కలిసిన వారిలో నాయకులు ఒమ్మి రమణ, గోక రమేష్‌బాబు, ఆతవ ఉదయ్‌భాస్కర్, అప్పలస్వామి, రామకృష్ణ, అప్పలరాజు, విజయరాజు తదితరులు ఉన్నారు.

మంత్రి వ్యాఖ్యలను ఖండించిన మాల మహానాడు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: యావత్ భారతావని స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఉన్న వేళ ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణ రెడ్డి దళిత, ఆదివాసీలను అమానుషంగా కించపరుస్తూ అనుచితంగా చేసిన వ్యాఖ్యలను మాలమహానాడు జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మాలమహానాడు నాయకులు తెరుపల్లి శ్రీనివాసరావు, బెలగాన రాదాదేవదాసు మాట్లాడుతూ ఏమి చూసి మంత్రులు ఇలా దళితులను కించపరుస్తారో తెలియటం లేదన్నారు. తాము వేసిన ఓట్లతో గద్దెను ఎక్కి లేనిపోని వ్యాఖ్యలు చేస్తున్న ఇటువంటి వారికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళిత, ఆదివాసీలు పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.


బ్యాంకు ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో ఈ నెల 22న తలపెట్టిన బ్యాంకు ఉద్యోగుల సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం విజయనగరం ఎస్‌బీఐ బజారు శాఖ వద్ద బ్యాంకు ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూఎఫ్‌బీయు జిల్లా కన్వీనరు పి.సతీష్ మాట్లాడుతూ బ్యాంకులు నుంచి కార్పొరేట్ సంస్థలు కోట్లాది రూపాయల రుణాలు తీసుకొని చెల్లించట్లేదని, ఇటువంటి మొండి బకాయిలను వసూలు చేయాలని డిమాండు చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఖాతాదారులపై విధిస్తున్న సేవా రుసుంలను తగ్గించాలని, బ్యాంకింగ్ చట్టంలో మార్పులు చేయరాదని ఆయన హితవు పలికారు. ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. యూనియన్ కార్యదర్శులు గుప్తా, సంతోష్, శ్రీకాంత్, సూర్యలక్ష్మి, మూర్తి, ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు

తెదేపా కార్యకర్తలకు సమాజంలో గుర్తింపు



గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శిరీష, నాయకులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలకు సమాజంలో గుర్తింపు ఉంటుందని శ్రీకాకుళం జిల్లా తెదేపా అధ్యక్షురాలు గౌతు శిరీష అన్నారు. దేశంలో ఏ రాజకీయపార్టీలో లేని కార్యకర్తల సంక్షేమం తెదేపాలో అందరికీ అందుతుందని, కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని ఆమె చెప్పారు. బుధవారం విజయనగరం మండలం దుప్పాడలో జరుగుతున్న తెదేపా ఉత్తరాంధ్రా జిల్లాల కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తాము తెలుగుదేశం పార్టీ కుటుంబంలో సభ్యులమని, తెదేపా కార్యకర్తలు ధైర్యంగా ప్రచారం చేసుకునే అవకాశం ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించారని ఆయన చెప్పారు. ఆయన నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావించాలని ఆమె కోరారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయన ఆశయాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆమె చెప్పారు. తెలుగుదేశం పార్టీపై ఎవరూ ఆరోపణలు చేసినా గట్టిగా కార్యకర్తలే తిప్పికొట్టాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు. శిక్షణ తరగతుల కన్వీనరు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందించిన ఎన్టీ రామారావు, డ్వాసర్దార్ గౌతులచ్చన్న లాంటి మహనీయుల ఆశయాలు మేరకు కార్యకర్తలు ప్రజల్లోనే ఉండి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌బాబు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని ఆయన చెప్పారు. సమావేశానికి ముందు సర్దార్ గౌతులచ్చన్న 108వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. సమన్వయకర్త నాగరాజు, అరకు, పాడేరు, ఇచ్ఛాపురం, గజపతినగరం, విజయనగరం నియోజకవర్గాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: బదిలీలతో ఖాళీ అయిన మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయుల స్థానాల్లో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని పీఆర్టీయూ డిమాండ్ చేసింది. బుధవారం సాయంత్రం పీఆర్టీయూ జిల్లా నాయకులు తవిటినాయుడు డీఈఓ అరుణకుమారిని కలిసి సమస్యను వివరించారు. వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు.


డీఈఓను కలిసిన పీఆర్టీయూ నాయకులు

గ్రామ పటాలను అందుబాటులో ఉంచాలి


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సర్వేశాఖ డీడీ కుమార్ తదితరులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: గ్రామ పటాలను అందుబాటులో ఉంచే చర్యలు తీసుకోవాలని సర్వేశాఖ డీడీ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం తన కార్యాలయంలో గ్రామపటాలపై సర్వేయర్లు, డ్రాఫ్ట్‌మెన్‌కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. వీటిని డిజిటలైజేషను చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. దీనివలన క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు తీసుకునే అవకాశముందన్నారు. కార్యక్రమంలో సర్వేశాఖ ఏడీ గోపాలరావు, సర్వే ఇన్స్పెక్టరు నారాయణ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పురపాలక ఉపాధ్యాయుల సమస్యలపై ఈ నెల 17న గురువారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది. బుధవారం ఫ్యాప్టో నాయకులు ఎ.సదాశివరావు, కె.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు పాఠశాలలను సందర్శించారు. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2**(రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా**: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**
- ★ **యోగమంత్ర** (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**
- ★ **అమృతం** (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ **హెల్దీ & టేస్టీ** – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ **ఆరోగ్యమస్తు** (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ **జీవనరేఖ చైల్డ్ కేర్** - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
- ★ **బాడీ మైండ్ & సోల్** - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
- ★ **విహారి** (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ **హెల్దీ డయాబెటిక్** (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: **మధురిమలు**, 7-00: **సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి** (కృష్ణ, దీప), 10-00: **మార్నింగ్ షో: అమ్మో బొమ్మ** (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), **మధ్యాహ్నం**: 1-00: **మాట్నీ: వంశానికొక్కడు** (బాలకృష్ణ, ఆమని), **సాయంత్రం**: 4-00: **ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్** (సత్యరాజ్, భానుప్రియ), **రాత్రి**: 7-00: **ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు** (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: **క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...**

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు –** మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) –** ఆహాతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్ –** ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్ –** టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **కడుపులో సునామీ... సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **కడుపులో సునామీ...** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబిరాణి తెలిపారు.


పాల జ్వరంతో నీరసించిన ఆవు

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లిపెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియంతోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువుకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. **– న్యూస్‌టుడే, పొదిలి**

కనకాంబరానికి పురుగుల బెడద

తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.



నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

ప్రతిభ



టీఎస్‌పీఎస్సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ. 16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్థీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: *12 సెప్టెంబరు*

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఉద్యోగాలు Jobs

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.
పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిక్స్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.
పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.
పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.anu.ac.in

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ. 2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ **వెబ్‌సైట్: www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) -1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: www.iimv.ac.in

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men = 8×32 women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
$\Rightarrow$ 5x + 20 = 220 $\Rightarrow$ x = 40
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore x = y$

59. I. 9x – 4x = 54.55 + 15.45
$\Rightarrow$ 5x = 70 $\Rightarrow$ x = 14
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, x < y

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 = \boxed{410}$

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 = \boxed{77}$

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
$203 + 99 = \boxed{302}$

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 = \boxed{120}$

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 = \boxed{734}$

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore 100\% = \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow$ x + 245 = 325
$\Rightarrow$ x = 325 – 245 = 80

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow$ 10 x = 300° $\Rightarrow$ x = 30
$\therefore$ Required difference = 5x – x
$= 4x = 4 \times 30 = 120"$

80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్


పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!

ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.



- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోంవర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

ఏది భిన్నం?







జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

వచ్చేది వారానికోసారే..

ఈ చిత్రాలు చూడండి.. ఇది ఒడిశా, ఆంధ్రా సరిహద్దు వివాదస్పద పంచాయతీలైనా కొటియా గ్రామాల్లో ఒకటైన గంజాయిభద్ర పంచాయతీలోని ఎగువశెంబిలోనివి ఇది గిరిశిఖర గ్రామం.. ఇక్కడ రెండు పాఠశాలలున్నాయి. ఒకటి ఒడిశాకు చెందినది.. రెండోది మన రాష్ట్రానిది. బుధవారం 'న్యూస్‌టుడే' గ్రామానికి వెళ్లగా పాఠశాల నిర్వహణ జాడే కనిపించలేదు. ఏళ్లుగా పాఠశాల భవన నిర్మాణం పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. స్థానికులను పాఠశాల ఎక్కడ అని అడిగితే ఓ రేకుల షెడ్డును చూపించి ఇదే మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలని చెప్పారు. బడికి తాళం వేసి ఉంది. ప్రతి సోమవారం ఉపాధ్యాయుడు వస్తారని చెప్పడం గమనార్హం. దీనిపై ఎంఈఓ గణపతిని వివరణ కోరగా పాఠశాల నిర్వహణ గ్రామంలో ఎక్కడో ఓ చోట జరుగుతూనే ఉంటుందని చెప్పడం కొసమెరుపు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

నేటి చిత్రం



తాళం వేసి ఉన్న పాఠశాల



నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనం ఇదే

జాతీయ పురస్కారానికి ఎంపిక

గరివిడి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గరివిడిలో నిర్వహిస్తున్న సిరి టెక్నాలజీ సంస్థకు జాతీయ పురస్కారం లభించినట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న దిల్లీలో జరిగిన జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్యశాలలో ఈ పురస్కారాన్ని కేంద్ర నైపుణ్యాల అభివృద్ధిశాఖ మంత్రి రాజీవ్‌ప్రతాప్ రూఢీ చేతులు మీదుగా సిరి టెక్నాలజీ వ్యవస్థాపకుడు సునీల్‌కుమార్ అందుకున్నట్టు తెలిపారు. గరివిడిలో సిరి టెక్నాలజీ ద్వారా పదోతరగతి ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతకు నైపుణ్యాల అభివృద్ధిపై రెండు నెలల పాటు ఉచిత భోజన, వసతులతో శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. 18-35 సంవత్సరాల్లోపు వయసు గల గిరిజన యువతీ యువకులు ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్లు 9948488872, 8179343821ను సంప్రదించాలని కోరారు.

గిరిజన విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ పద్మ



మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ పద్మ, చిత్రంలో ఐటీడీఏ పీవో లక్ష్మీశ

పార్వతీపురం/బెలగాం, న్యూస్‌టుడే: గిరిజన విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఎం.పద్మ తెలిపారు. బుధవారం జిల్లాలో గిరిజన ప్రాంత పర్యటనకు వచ్చిన ఆమె పార్వతీపురంలోని కలెక్టరు క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో నీటిశుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరువేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేసేవరకు సీఆర్టీలతో విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా సైన్సు ప్రయోగాశాలు, గ్రంథాలయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యతో పాటు క్రీడలు, నృత్యంపై శిక్షణకు ప్రత్యేకంగా కొన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.549కోట్లతో 2,133 కి.మీ పొడవైన రహదారుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. గిరిజన గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ బాధ్యతను సెర్ప్ ద్వారా గిరిజన గ్రామైక్య సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం భవనాల నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు రావలసి ఉందని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ కూడా పాల్గొన్నారు.

రైతుబజార్లలో కిలో రూ.23 లకే ఉల్లిపాయలు

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: ఉల్లిపాయల ధరలకు రెక్కలు రావడంతో ప్రభుత్వం చొరవ చూపించింది. పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు మార్కెటింగ్ శాఖ ద్వారా జిల్లాలోని నాలుగు రైతుబజార్లలో తక్కువ ధరకు ఉల్లిపాయల అమ్మకాలు చేపట్టింది. బహిరంగ మార్కెట్లో ఉల్లిపాయలు కిలో రూ.27-30 ధర ఉంది. రైతుబజార్లలో కిలో రూ.23 ధరలకు అమ్మకాలు బుధవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తంగా 14960 కిలోల ఉల్లిపాయలు రైతుబజార్లలో నిల్వ చేశారు. ఆర్‌అండ్‌బి రైతుబజారులో 6600 కిలోలు, రింగ్‌రోడ్డు రైతుబజారులో 4400 కిలోలు, ఎం.ఆర్.హెచ్‌లో 2200 కిలోలు, ఎస్.కోట రైతుబజారుకు 1760 కిలోల ఉల్లిపాయలను ఆయా రైతుబజార్ల ఎస్టేట్ అధికారులు లారీ నుంచి దింపించుకుని అమ్మకాలు చేపట్టారు. ఉల్లిపాయల విక్రయాలను మార్కెటింగ్ శాఖ అధికారి గంగాధర్ పర్యవేక్షిస్తున్నారు.

పౌర సమాచార అధికారులకు శిక్షణ

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం అమలులో పౌర, సహాయ పౌర సమాచారాధికారులకు శిక్షణ ఇస్తామని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డి.సూర్యారావు అన్నారు. బుధవారం ఉదయం ఎస్.కోటలో జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.ఎస్.రాజు, ప్రధాన కార్యదర్శి జి. సూర్యనారాయణలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సమాచార హక్కు చట్టం అమలులో పౌర సమాచార, సహాయ పౌర సమాచార అధికారుల పాత్ర కీలమన్నారు. వీరికి చట్టంపై అవగాహన లేకపోవడం వల్ల చట్టం వినియోగంలో ప్రజలు, ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఉద్దేశం నీరుగారుతుందన్నారు. ఇది గమనించిన హెచ్‌ఆర్‌డీఓ, సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక సంస్థ సంయుక్తంగా రిసోర్సుపర్సన్‌లను జిల్లానుంచి ఇద్దరు చొప్పున తయారు చేయడంలో భాగంగా పనిచేస్తున్నామన్నారు. ఐక్యవేదిక తరపున జిల్లానుంచి ఇద్దరు ఈ నెల 12, 13, 14వ తేదీల్లో శిక్షణ పొందారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సూర్యనారాయణ, గౌరవాధ్యక్షులు ఎం.ఎస్.రాజులు హాజరై శిక్షణ పొందారన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది అధికారులకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.